నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
శనివారం | సెప్టెంబర్ 28. 2024 | www.navatelangana.com

మన ఊరు మన బడి పాఠశాలలను తనిఖీ

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని చౌడూర్, కొల్లూరు, నవాబ్ పేట కూచూర్ రుద్రారం గ్రామ పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి సంబంధించిన పనులను ఎంఈఓ నాగ్య నాయక్ రాష్ట్ర స్థాయి అధికారి షణ్ముఖ చారి ఇంజనీర్ జెక్య నాయక్ లు పరిశీలించారు. పాఠశాలల్లో భవనాల మరమ్మతుల నిర్మాణం, నీటి సంపుల నిర్మాణం, చేతులు శుభ్ర పరిచే స్థలాలు, డిజిటల్ క్లాస్ రూంలు, డైనింగ్ హాల్ సంబంధించిన పనులను నాణ్యతతో నిర్మాణం చేపట్టాలని సంబంధించిన కాంట్రాక్టర్లు, చైర్మన్‌లు ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ జనార్ధన్ ఉపాధ్యాయులు ఉన్నారు.

శునకాల స్వైర విహారం.. భయాందోళనలో ప్రజలు



జడ్చర్ల :జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు కల్వకుర్తి రోడ్డులో కుక్కలు గుంపులు గుంపులుగా విహారం చేస్తున్నాయి.రోడ్డుపై వెళ్లే జనాలు చిన్న పిల్లలు వాహనదారులు భయాందోళన గురవు తున్నారని కాలనీ వాసులు తెలి పారు. మున్సిపల్ కమిషనర్ రాజయ్యకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి కుక్కలను తరలించాలని కాలనీవాసులు కోరారు.

చేప పిల్లల పంపిణీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లోని అన్ని చెరువులలో ఉచిత చేప పిల్లల పంపిణీ చేపడుతున్నట్లు జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం చేప పిల్లల పరిశీలన కోసం గోదావరి జిల్లాలు ఖమ్మం జిల్లాలో పర్యటించి పరిశీలించినట్లు వారు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మత్స్యకారుల కుటుంబాల అందరికీ ఈ ఏడాది ఎంతో ఆదాయం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రెండు బైకులు ఢీ: ఒకరు మృతి

నవ తెలంగాణ మిడ్జిల్

రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి ముగ్గురికి గాయాలైన సంఘటన శుక్రవారం జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం నుండి బైక్పై కొత్తపల్లి వైపు వెళ్తున్న నరసింహ, కొత్తపల్లి నుండి వస్తున్న భాను ప్రకాష్, ఆనందు బైక్ పై మిడ్జిల్ వైపు వస్తున్న గా రాణి పేట గ్రామ శివారులోని రెండు బైకులు ఎదురుగా ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలు అయినాయి సంఘటన స్థలానికి ఎస్సై చేరుకొని గాయపడిన వాటిని 108 వాహనం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నరసింహ(30). ఒంగోలు నుండి వలస వచ్చి మిడ్జిల్లో మేస్త్రి పని చేస్తూ ఉండేవాడని తెలిపారు. ఉదయం మేస్త్రి పనికి వెళ్తుండగా బైకులు ఢీకొనడంతో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఒంగోలులో ఉంటున్న మృతిని నరసింహ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని ఆమె తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన భానుప్రసాద్ కాలు ఇరిగిందని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు సంఘటన పైన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు ఎస్సై తెలిపారు. ఫోటో రైట్ అప్ రాణి పట శివారులో రెండు బైకులు ఢీకొనడంతో రోడ్డుపై పడిపోయిన వ్యక్తులు

కౌమార విద్య ఉపాధ్యాయులకు శిక్షణ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర విద్యా శాఖ , జిల్లా విద్యాశాఖ నాగర్ కర్నూల్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో జిల్లా స్థాయిలో కౌమార విద్య పై ఉపాధ్యా యులకు శిక్షణ,విద్యార్థులకు పోస్టర్ మేళా స్థానిక లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలోజిల్లాలో వున్న 83 పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు హజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు మాట్లాడుతూ జిల్లాలో 63 ప్రభుత్వ ఉన్నత 4 కస్తూర్బా గాంధీ, 5 మోడల్,8ప్రైవేటు సీసీ. పాఠశాలలో కౌమార విద్యా కార్యక్రమంలో భాగంగా కౌమార దశలో బాల బాలికలకు కలిగే శారీరక మానసిక, ఉద్వేగ పరమైన మార్పుల గురించి విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి శర్ఫుద్దీన్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎస్ టి ఐ సంక్రమిత వ్యాధుల నివారణకు అవసరమైన జీవన నైపుణ్యాలనుపెంపోందించడం. మాదకద్రవ్యాల దుర్వినియోగానికి ఇతర ప్రమాదకర ప్రవర్తనలకి ఉన్న సంబంధాలను, లైంగిక వేధింపులు, భావవ్యక్తీకరణ ద్వారా వ్యక్తుల మధ్య ఆరోగ్యవంతమైన సంబంధాలు ఏర్పాటు చేసుకోవడం మరియు కౌమారానికి సంబంధించిన వివిధ అంశాలపై పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం పోస్టర్ మేళాలో గెలుపొందిన విమల హై స్కూల్ అచ్చంపేట ఈశ్వర్ చంద్ర విద్యార్థి కి ప్రథమ, రాకిఫ్ జడ్పీహెచ్ఎస్ గాంధీ మోడల్ స్కూల్ విద్యార్థికి ద్వితీయ బహుమతులు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ ,నివారణ విభాగం అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ శర్ఫుద్దీన్, వెంకటేశ్వర రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మహబూబ్ నగర్ : రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సరోజినీర్ రాములమ్మ ఫార్మసీ కళాశా లలో కళాబృందాల చేత మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, సిటీం ఆధ్వర్యంలో చైతన్య సామాజిక కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు చూపించి. మోసాలు చేస్తున్నారని అలాంటి వాటికి ఆకర్షితులు కావద్దని సూచించారు.అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు ,డయల్-100కు ఫోన్ చేసి తెలపాలన్నారు.మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్పీ డి.జానకి సందేశాన్ని పోలీసులు విద్యార్థులకు వినిపించారు.ఈ కార్యక్రమంలో, మహిళా పోలీసు స్టేషన్ సి.ఐ.శ్రీనివాస్, మహబూబ్ నగర్ రూరల్ పోలీసు స్టేషన్ సీఐగాంధీ నాయక్, సైబర్ క్రైం, ఐ.టి విభాగాల ఎస్.ఐ.శ్రావణ్ పోలీసు కళా బృందం సభ్యులు డి.రాములు, బి.జగదీష్, కె.శ్రీనివాస్, శివరాములు, షీ టీం సభ్యుడు రఘువరణ్, ఏ.హెచ్.టి.యు సభ్యుడు వరప్రసాద్, కళాశాల చైర్మన్ డాక్టర్ బాల్ రాజు ,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు డబల్ బెడ్ రూములు అందజేయాలి

- డబల్ బెడ్ రూము పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పెద్ద ఎత్తున నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు కల్వకుర్తి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాకు అఖిలభారత మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు గీతమ్మ హాజరై మద్దతు ప్రకటించారు .ఆమె మాట్లాడుతూ కోట్ల రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 90 శాతం పూర్తయినప్పటికీ వృధాగా వాటర్ ట్యాంకులు పైపులు కిటికీలు తలుపులు డ్యామేజ్ అవుతుంటే మిగిలిన పనులు పూర్తి చేసి పేదలకు ఇవ్వటానికి ప్రభుత్వానికి ఎందుకు చేతులు రావడంలేదన్నారు. 17 నెలల క్రితం లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి చిన్నచిన్న పనులు పూర్తిచేసి పంచకపోవడం వల్ల వేల రూపాయలు ఇంటి అద్దెలు ఎన్నో ఇబ్బందులు పడుతూ కడుతున్నారన్నారు. కలెక్టర్ లబ్ధిదారులతో ఈఈ గారితో సమాచారం తెప్పించుకొని పనులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల పోరాట సంఘం అధ్యక్షులు ఆంజనేయులు ఉపాధ్యక్షులు నరసింహ, పద్మ సహాయ కార్యదర్శి వెంకటాచారి, సోషల్ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణ, సాయిబాబు,కృష్ణవేణి, కోశాధికారి శ్రీనివాసులు, శ్రీనివాసులు గౌడ్, పద్మ ,పార్వతమ్మ, అరుణ్, మణి ప్రకాష్, సుభాన్, అలివేల,తస్లీమ్ బేగం మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సోమశిల, నిర్మల్ కు జాతీయ పర్యాటక అవార్డులు

- హర్షం వ్యక్తం చేసి,అభినందనలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణలోని రెండు పర్యాటక గ్రామాలకు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కాయి. 2024 సంవత్సరానికి గాను కేంద్ర పర్యాటక శాఖ ఎనిమిది కేటగిరీలలో నిర్వహించిన పోటీలలో "స్పిరిచ్యువల్ - వెల్నెస్ " కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల, "క్రాఫ్ట్" కేటగిరీలో నిర్మల్ ను ఎంపిక చేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో "భారత ఉప రాష్ట్రపతి "జగ్దీప్ ధన్కడ్" ముఖ్య అతిథిగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవం చేశారు. నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ టాయ్స్,ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్. పెంటయ్య, సోమశిల జిల్లా పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహా ఈ అవార్డులను అందుకున్నారు.సోమశిల, నిర్మల్ కు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దకడంపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు.తన స్వంత నియోజకవర్గమైన కొల్లాపూర్ లోని సోమశిలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయమని తెలిపారు. కళాకారుల నైపుణ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

సమస్యల్లో దివిటిపల్లి

- నిర్వహణ భారం
- నిలిచిన పారిశుధ్యం పనులు
- ద్వీపం లా మారిన కాలనీ

మహబూబ్‌నగర్ మండలం దివిటిపల్లి పంచాయితీ సమీపాన జాతీయ రహదారికి దగ్గర ఓ ద్వీపంలా ఉంది. దాని పేరే రెండు పడకల కాలనీ.అట్టహాసంగా కాలనీ ఏర్పాటు చేసి అప్పటి మంత్రి కేటీఆర్ చేత ప్రారంబించారు. ఇప్పుడా కాలనీ పరిస్థితి దయనీయంగా మారింది. ఆకాలనీకి నిధులు ఎలా వస్తాయో తెలియదు. పాత దివిటిపల్లికి అనుసందానం చేశారు. ఆ గ్రామ నిధులను మాత్రం కాలనీకి ఖర్చు చేయడానికి వీలులేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్ఎఫ్‌సి, కేంద్ర ప్రభుత్వ నిధులు వస్తాయి. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కాలనీకి జనాభా లెక్కల్లో లేనందున నిధులు రావడం లేదు. దీంతో ఈ కాలనీ అభివృద్ధిపై నీలి నీడలు కమ్ముకున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ,రోడ్లు, విద్యుత్, తధితర అనేక సమస్యలు ఉండి పరిష్కారానికి నోచుకోవడం లేదు. అయితే నిధులు కొరత ఉన్నా.. కాలనీ సమస్యల పరిష్కారం కృషి చేస్తామని ఎంపీడీఓ కరుణశ్రీ తెలిపారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గత ప్రభుత్వం కేసీఆర్‌నగర్ పేరుతో ఇక్కడ 1024 రెండు పడకల గదులను నిర్మించారు. అక్కడ ఒక కాలనీ వెలిసింది. సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. జనాభా ప్రాతిపదికన నిధులు వస్తున్నాయి.2011 జనాభా లెక్కల ప్రకారం నిధులు వస్తుండటంతో కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీకి నిర్వాహణ కోసం నిధులు రావడం లేదు. ముఖ్యంగా ఇంటి పన్నులు వసూలు చేస్తే... కొంత బడ్జెట్ వచ్చే అవకాశముంది.ఇంటి పన్నులు వసూలు





చేయడం లేదు.ఈ కాలనీని మహబూబ్‌నగర్ మున్సిపాల్టీలో కలిపితే సమస్యలు పరిష్కారమౌతాయి. దీనికి చట్టపరమైన చర్యలు విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సింది. గ్రామపంచాయితీలో కలిపినా.. బడ్జెట్ రాకపోవడం వల్ల పనులు జరగడం లేదు. దీంతో ఎంపీడీఓ కింది స్థాయి సిబ్బంది తలలు పట్టకుంటున్నారు. ఇప్పటికైనా కాలనీ కోసం విధానపరమైన నిర్ణయాలు తీసుకొని సమస్యలు పరిష్కారం చేయాల్సి ఉంది. కాలనీకి వెల్లాలంటే రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి వెల్లాల్సింది. వర్షాకాలం బ్రిడ్జికింద మోకాళ్లలోతు నీళ్ల వస్తున్నాయి.దీంతో మహిళలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి గుండా రావడానికి దారి లేదు. అక్కడ సిగ్నల్ ఏర్పాటు చేసి రోడ్డు దాటేందుకు వీలు కల్పించాల్సి ఉంది. గ్రామం వేసి రోడ్డు నిర్మాణం చేయక పోవడంతో కాలనీ వాసులు పడే బాదలు వర్ణనాతీతం.



సాధ్యమైనంత వరకు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం.



కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీకి బడ్జెట్ సమస్య ఉంది. అయినా సమస్యలను ఎప్పటి కప్పడు పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. ఇంకా కొన్ని గ్రామాలల్లో ఫించన్లు ఇవ్వాల్సింది. 2018 తర్వాత కొత్తగా ఫించన్లు ఇవ్వలేదు. ఈలోపు 60 ఏళ్ల దాటిన వారు సైతం ఫించన్ అడుగుతున్నారు. ముఖ్యంగా రైల్వే ప్లాట్ ఫాం కేంద్ర పరిధిలో ఉండటం వల్ల రహదారి మరమతుల కోసం అనుమతులు అవసరం ఉంటుంది.ముఖ్యంగా ప్రజలు ఇంటి సమీపాన చెత్త, చెదారం, నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి. అదమరిస్తే... ఆనారోగ్యాల బారిన పడతారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం బాగుకోసం ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం సైతం అందుకోసం కృషి చేస్తోంది.

కరుణ శ్రీ, మహబూబ్‌నగర్ ఎంపీడీఓ

కొత్త గ్రామపంచాయితీగా గుర్తించాలి



రెండుపడకల గదుల నిర్మాణం చేశారు. కాని మౌళిక వసతులు కల్పించడం లేదు. ముఖ్యంగా విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ చక్కదిద్దడం లేదు.ఈ కాలనీని మహబూబ్‌నగర్ మున్సిపాల్టీలో కలపాలి. లేకుంటే కాల నీకి ప్రత్యేక గ్రాంటు ద్వారా సమస్యల పరి ష్కారం చేయాల్సింది.

కడియాల మోహన్,
సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు

పర్యాటక ప్రదేశాలకు పూర్వ వైభవం తెస్తాం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అనేక దర్శనీయ స్థలాలు, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని ,ప్రత్యేకించి నల్లమల అటవీ ప్రాంతం, జూరాల ప్రాజెక్టు ,పిల్లలమర్రి, సోమశిల, కోయిల్ సాగర్ ,సరళ సాగర్, జోగులాంబ శక్తిపీఠం, కురుమూర్తి, మన్యంకొండ వంటి అనేక ప్రసిద్ధ దేవాలయాలు ,సందర్శించే స్థలాలు ఉన్నాయని తెలిపారు .అలాగే సంస్థానాధీశులు కట్టించిన అనే కోటలు జిల్లాలో ఉన్నాయని, ప్రకృతి రమణీయ స్థలాలు ,వ్యూ పాయింట్స్ సైతం అనేక ఉన్నాయని తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణం చుట్టూ సుమారు 20 వేలకు ఎకరాలకు పైగా అటవీ ప్రాంతం ఉందని, ఎకోటరిజాన్ని ,ట్రెక్కింగ్ ను అభివృద్ధి చేసేందుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేయడం ద్వారా వేలాది మంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా హైదరాబాద్‌కు దగ్గరగా ఉండడం, టూరిజానికి మంచి అవకాశాలు ఉన్నాయని ,అయితే గత పాలకులు టూరిజం ప్రాంతాలలో సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల ఇవి పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదని, రాబోయే నాలుగేళ్లలో పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించి వేల మంది టూరిస్టును ఆకర్షించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అధపుకలెక్టర్ ఎస్ మోహన్ రావు మాట్లాడారు. జిల్లా పర్యాటకశాఖ ఇన్చార్జి అధికారి వెంకటేశ్వర్లు సమావేశానికి అధ్యక్షత వహించారు. మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ తరపున సీఎం ఓ బాలు యాదవ్ పాల్గొన్నారు.

'బుద్ధారం మురాహరిని శిక్షించాలి '

నవ తెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



వికలాంగుల పై బెదిరింపులకు పాల్పడుతున్న బుద్ధారం మురాహరినీ కఠినంగా శిక్షించాలని వికలాంగుల పరిరక్షణ సమితి నాయకులు డిమా ండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో సీఐకి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వికలాంగుల సంఘం అధ్యక్షుడు నారందాసు శ్రీశైలం కార్యదర్శి మొల్గర పరశురాములు మాట్లాడుతూ బంగారి పర్వతాలకు మద్దతుగా నిలుస్తే మీ అందరిపై అక్రమంగా కేసులు నమోదు చేయించి జైలుకు తరలించే విధంగా చూస్తానని నాయకులను బెదిరించడం సహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్, కాశన్న ,సైదులు, రాజు, శ్రీదేవి ,భారతి,, వెంకటస్వామి, గణేష్ ,వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

2008 డీఎస్సీ అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో 2008 డీఎస్సీలో నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వము రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చిన 100 రోజుల్లోనే డీఎస్సీ 2008 వారికి కాంట్రాక్టు విధానంలో ఉద్యోగాలు ఇస్తున్నామని మార్చి 10న ప్రకటించింది. 12న క్యాబినెట్ ఆమోదం పొందింది. మార్చి 14న జీవో నెంబర్ 9 ద్వారా వీళ్లకు కాంట్రాక్టు విధానంలో ఎంటీఎస్ ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా ఉద్యోగంలో తీసుకోవాలని విధివిధానాలు రూపొందించే క్యాబినెట్ సభ కమిటీకి అప్పగించిందన్నారు. తర్వాత శుక్రవారం రాష్ట్రంలో అన్ని డీఈఓ ఆఫీసు నందు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి తీసుకోవడం జరిగిందన్నారు. మన మహబూబ్‌నగర్ జిల్లా నందు 80 నుంచి 90 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకొని ఎస్జీటీ ఉద్యోగంలో జాయిన్ కావడానికి అనుమతి ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జులు బి నరేష్, కృష్ణవేణి, శ్రీలత, జయన్న శ్రీనివాసులు, బాలస్వామి తదితరులు ఉన్నారు,

ఘనంగా కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ప్రజాస్వామిక వాది మానవతావాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధికారి ఇందిర,, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, , వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్,,,డీసీసీ ప్రధాన కార్య దర్శి సిరాజ్ ఖాద్రీ,,సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్అలి, సిజె బెనహర్, రాములుయాదవ్, కౌన్సిలర్లు తిరుమల వెంకటేష్,జాజి మొగ్గ నర్సింహులు, మోతిలాల్, పాల్గొన్నారు.

బాలానగర్ : స్వాతంత్ర పోరాట యోధుడు తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని బాలానగర్ మండల కేంద్రంలో, ఉడిత్యాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, యాదయ్య,కారోబార్ వెంకటయ్య. పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

జడ్చర్ల: కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని , స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ చైర్ పర్సన్ పాలాది సారిక, కమిషనర్ రాజయ్య , కౌన్సిల్ సభ్యులు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.





కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించు కొని జడ్చర్ల పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. .కార్యక్రమంలో బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు,సురభి విజయ్ కుమార్, గోనెల రాధాకృష్ణ, సురబి రఘు,వెంకటేష్,,రాములు, చెన్నయ్య ,తదితరులు పాల్గొన్నారు

నవాబ్‌పేట: మండల కేంద్రము లోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎంపీఓ బద్రు నాయక్ ,సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ,సర్వేయర్, జూనియర్ అసిస్టెంటు బాల్ రాజు రికార్డు అసిస్టెంట్ గోపాల్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల మంచి చెడు చూడవలసిన బాధ్యత పిల్లలపై ఉందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శుక్రవారం వయోవృద్ధుల వారో త్సవం సందర్భంగా సీనియర్ సిటిజం ఫోరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మైదానం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ వయోవృద్ధులతో ప్రతిజ్ఞ చేయించారు. నేటి ఆధునిక యుగంలో వయోవృద్ధులను చూసుకోవలసిన పిల్లలు సరైన మార్గంలో నడవడం లేదని, అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేకే ట్రస్ట్ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కార్డుల పంపిణీ

నవతెలంగాణ- నవాబ్‌పేట



నవాబుపేట మండల కేంద్రంలో జేకే ట్రస్టు ద్వారా పురుషులకు, మహిళలకు,దివ్యాంగులకు వృద్ధులకు, వ్యక్తిగత ప్రయోజనాలు పొందుటకు జేకే ట్రస్ట్ సంబంధించిన గుర్తింపు కార్డులిచ్చారు.తాము ఇచ్చిన కార్డు ద్వారా జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలలో ప్రయోజనాలను పొందవచ్చని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సూచించారు.ఈ అవకాశాలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టంకర నిరంజన్ కాంగ్రెస్ కార్యకర్తలు జోగు చందు.పుట్టి మహేష్ కుమార్.లోకి రావు ప్రభాకర్.మహమ్మద్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

కూలిన ఇల్లును అధికారుల పరిశీలన

- ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి : బ్యాగరి అంజమ్మ



రాజాపూర్ : గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల రాజాపూర్ మండలంలోని కుచ్చరకల్ గ్రామ 3వ వార్డుకు చెందిన బ్యాగరి అంజమ్మ ఇల్లు కూలిపోయింది. దీంతో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం గురువారం మండల ఆర్ఐ మంజుల, గ్రామపంచాయతీ కార్యదర్శి మంగమ్మ కూలిపోయిన ఇల్లును పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఇల్లు కూలి చాలా నష్టపోయానని.. ప్రభుత్వపరంగా ఆదుకుని సహాయం అందించాలని బ్యాగరి అంజమ్మ అధికారులను వేడుకుంది. కూలిన ఇల్లును పరిశీలించిన వారిలో నాయకులు నాగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, కుమ్మరి వెంకటయ్య, మోటె సత్తయ్య, బోయ శ్రీనివాస్, చీమల శివకుమార్, అనుపూరి రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

నవతెలంగాణ మహబూబ్ నగర్



ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీ.జి అటానమస్ కళాశాలలో శుక్రవారం యువ పర్యాటక క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హిం చారు. కళాశాలప్రిన్సిపల్ ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్ ప్రపం చంలో మాట్లాడుతూ చాలా దేశాలు పర్యాటక రంగంపై ఆధారపడి తమ దేశ ఆదాయాన్ని పెంచుకుంటున్నారని తెలిపారు.పర్యాటక రంగంపై వివిధ వర్గాలకు జీవనోపాధి ,ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు .మనదేశంలో వివిధ సముద్ర తీర రాష్ట్రాలు పర్యాటక రంగంపై ఆదాయాన్ని సమకూర్చుకొని అభివృద్ధి చెందుతున్నట్లు వారు వెల్లడించారు .మన రాష్ట్రంలో చాలా ప్రదేశాలు చారిత్రక ప్రాధాన్యం కలిగి ప్రాంతాలను ,విద్యార్థులందరూ చారిత్రక పురావస్తు ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను చూడటానికి ఇష్టపడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో యువ పర్యాటక క్లబ్బు కన్వీనర్ ఎం మద్దిలేటి ,కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్, కిషోర్, ఉషా లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

- మండల విద్యాధికారి భాస్కర్ సింగ్.

నవతెలంగాణ - ఆత్మకూరు



అమరచింత మండల పరిధిలోని సింగంపేటలో శుక్రవారం అమరచింత మండలం విద్యాధికారి భాస్కర్ సింగర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు సమయ పాలన పాటించా లని సూచించారు. పాఠశాల యందు విద్యార్థులతో సరళ పదాలు, గుణింత పదాలు వ్రాయించడం జరిగింది.తక్కువ తప్పులతో రాసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

- ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి ఏస్. శిరీష

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు నందు నేడు శనివారం నేషనల్ లోక్ అదాలత్ ఉంటుందని కావున ఎవరైనా కేసులు రాజీ పడదగిన వారు ఈ సందర్భంగా ఇరువురు వచ్చి రాజీ పడి కేసులు తొలగించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.లోక్ అదాలత్ నందు ముఖ్యంగా చిన్నచిన్న దొంగతనాలు, భూ తగాదాలు, పేకట కేసులు, ట్రాఫిక్ సంబంధమైన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, అక్రమ రవాణా ఇసుక, మట్టి, కేసులు, చిట్ ఫండ్ కేసులు, వివాహ సంబంధ కేసులు, మొదలగునవి రాజీ చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు జూనియర్ సివిల్ కోర్టు లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

- కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సురేష్

వీపనగండ్ల : మామిడిలో రైతులు సస్యరక్షణ చర్యలు సకాలంలో చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ ఆధ్వర్యంలో మామిడి తోటల రైతులకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ మాట్లాడుతూ కొమ్మ కత్తిరింపులు తర్వాత తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువులు, నీటి యాజమాన్యం, చీడపీడల నివారణ, పూత, పిందె రాలకుండా తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై మామిడి రైతులకు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యాన అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ నరసయ్య, జిల్లా ఉద్యాన అటు పరిశ్రమ అధికారి నాగిరెడ్డి, మండల ఉద్యమ శాఖ అధికారి కృష్ణ, వివిధ మండలాల ఉద్యాన శాఖ అధికారులు సురేష్, శివ తేజ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే కార్యక్రమం.

ఆత్మకూర్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపురం నందు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ నందు కాలువలు శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,కమిషనర్ నాగరాజు, మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఆర్పీలు, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ కార్మికులు ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి సన్మానం

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం నందు శుక్రవారం స్వచ్ఛభారత్‌బి స్వచ్ఛ ఆత్మకూరు, స్వచ్ఛతా హి సేవ బి2024 , కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ సిబ్బందిని సన్మానించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్మన్ ,కమిషనర్ ,మున్సిపల్ సిబ్బంది ,మున్సిపల్ ప్రత్యేక అధికారి, వార్డ్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తువుల వితరణ

మదనాపురం: మండలంలోని దుప్పల్లి గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహేందర్ గౌడ్ స్వంత ఖర్చులతో వెచ్చించిన 30 జతల క్రీడా దుస్తువులను శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి విద్యార్థులకు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ గుప్తా, ఉపాధ్యాయ బృందం మహేందర్ గౌడుని ఘనంగా సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినీలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తా

ఆత్మకూర్ : ఆత్మకూర్ ,అమరచింత మండల తహసీల్దార్లుగా శుక్రవారం నూతన తహసీల్దారులు బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు మండల తహసీల్దారులు షేక్ చాంద్ భాషా ,అమరచింత మండల సి. రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని తెలిపారు. అందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్లకు స్వాగతం పలికారు.

మంచి నీటి సహాయకులకు ధృవపత్రాలు

మదనపురం :కొత్తకోట మండల కేంద్రంలో ఆయా గ్రామాల మంచి నీటి సరఫరా సహాయకులకు మిషన్ భగీరథ డిఈఈ జైపాల్ రెడ్డి ధృవ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పంప్ హౌజ్ నుండి నీటిని విడుదల చేసేటప్పుడు ఫిల్టర్ బెడ్లను సరి చూసుకోవాలన్నారు.ల్యాబ్ టెక్నీషియన్లు అవకతవకలు ఉంటే అధికారులకు విన్నవించాలని సూచించారు.కార్యక్రమంలో,ఏఈఈ శివానంద్,ఆయా గ్రామాల మంచి నీటి సహాయకులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు బెంచీలు ,కుర్చీలు వితరణ

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని జెడ్పీ.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల కు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చుక్క శ్యామల కరుణాకర్ యాదవ్ శుక్రవారం ఐదు బెంచీలు, ఐదు కుర్చీలను వితరణ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ ఎంఈఓ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చైర్మన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాలకు కుర్చీలు, బెంచీలు వితరణ చేసిన చైర్మన్ చుక్క శ్యామల కరుణాకర్ యాదవును అభినందించారు.కార్యక్రమంలో, గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ మాజీ ఈశ్వరమ్మ వెంకట స్వామి, మాజీ వార్డ్ మెంబర్ సురేష్ రెడ్డి గ్రామస్తులు ఎండి మహబూబ్ పాషా ,సుధాకర్ రెడ్డి, గట్టు రాజయ్య, బాల పీరు, ఈర్ల రాజు, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

శ్రీవాణి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- ఆత్మకూరు

పట్టణంలోని శ్రీవాణి పాఠశాల విద్యార్థులకు మున్సిపాలిటీ వారు నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై నిర్వహించిన వ్యాసరచన ,వాల్ పెయింటింగ్ పోటీలలో శ్రీవాణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నందు పాఠశాల విద్యార్థులను సన్మానించి, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,కమిషనర్ నాగరాజు ,కౌన్సిలర్ రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు కిషన్ చంద్, పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కల్వరాల గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ వీపనగండ్ల.

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో శుక్రవారం రోజు గ్రామ గౌడ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా రమేష్ గౌడ్, అయ్యన్న గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా రామన్ గౌడ్ ,భాస్కర్ గౌడ్, యాదగిరి గౌడ్, కార్యదర్శులుగా సత్యనారాయణ గౌడ్, రాజు గౌడ్ కోశాధికారిగా శ్రీనివాస్ గౌడ్, దర్గయ్య గౌడ్ కార్యవర్గ సభ్యులుగా నాగేంద్ర గౌడ్ ,రామన్ గౌడ్, రవీందర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చదువుతోపాటు క్రీడలలో రాణించాలి.

నవతెలంగాణ- వీపనగండ్ల

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ నరసింహ అన్నారు. మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశా ఆవరణంలో ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలను ఎంఈఓ నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నరసింహ మాట్లాడుతూ క్రీడలు గెలుపు, ఓటమిల స్ఫూర్తిగా తీసుకొని ఆడాలని అన్నారు. కార్యక్రమంలో క్రీడల నిర్వహణకు రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ మాజీ మండల రైతు బంధు అద్యక్షులు ఎత్తం కృష్ణయ్య ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా పరిశుభ్రతను పాటించాలి

నవతెలంగాణ- మదనాపురం

వ్యాదులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహశీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే సందర్భంగా రహదారులను,గ్రామ వీదులను పరిశీలించి మాట్లాడారు.ఇండ్ల పక్కల ఉంటున్న చెత్తను తొలగించి, తొట్టెలో నీటిని నిల్వ ఉంచకూడదన్నారు..కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు,ప్రజలు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయసాధనకు కృషి చేయాలి



- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ - వనపర్తి

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూ 109వ జయంతి వేడుకలను శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ, వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుంది అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు.పద్మశాలి సంఘం చైర్మన్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి, మలి విడత ఉద్యమంలో కొండా లక్ష్మణ్ నిస్వార్థంగా పోరాటం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కొరకు తన స్వంత ఇంటిని కార్యకర్తల సమావేశం కొరకు కేటాయించిన నిశ్వార్థపరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, బీసీ సంక్షేమ శాఖాధికారి బి. సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు,బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్, కోళ్ల వెంకటేష్, యం. దేవన్న నాయుడు, పద్మశాలి సంఘం నాయకులు సతీష్ యాదవ్, జే . వెంకట్రా ములు, శ్రీనివాసులు, సత్యనారణ, రాములు బాలస్వామి శ్రీనివాసులు నివాళులర్పించారు.

వనపర్తి : నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ మనందరికీ,ముఖ్యంగా నేటి యువతరానికి మార్గదర్శకులని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో చేసిన ఎనలేని కృషిని, పోరాట పటిమను స్మరించుకున్నారు. నిఖార్సయిన తెలంగాణ వాది బాపూజీ అని పేర్కొన్నారు.తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

వనపర్తి రూరల్ :వనపర్తి జిల్లా కేంద్రంలోని ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలవసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ జిల్లా నాయకులు నత్తి సుధాకర్, అశోక్ ,ఈశ్వర్, కురుమన్న ,నాగరాజు, చిన్న రాములు, నగేష్, ఎల్ల స్వామి, తరుణ్, శశి, వికాస్, శ్రీను, కిరణ్, రాముడు ,లక్ష్మణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

వనపర్తి రూరల్ :వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్బి ఆర్ ఎ పార్టీ నాయకులు కొండ లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ విజయకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, నందిమల్ల అశోక్, జాత్రు నాయక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచరవి, గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు









మదనాపురం :ఐటీఐ స్థాపనతో ఎంతో మందికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఉపాధి కల్పించారని తహశీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు.శుక్రవారం మదనపురం మండల తహశీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరి,సర్వేయర్ సుచరిత,సిబ్బంది నరసింహ ,శ్రీనివాసులు ,శ్రీవిద్య,అనిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు బీమా చేయించాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి : స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలు, జీవన్ జ్యోతి, సురక్ష యోజన భీమా చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం ఉదయం డ్రై డే కార్యక్రమంలో భాగంగావనపర్తి మండలం అంజనగిరి, పాన్గల్, బండపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో జరుగుచున్న డ్రై డే కార్యక్రమాలను పరిశీలించడంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి అయిన వాటికి మెజర్మెంట్ బుక్ సిద్ధం చేసి సోమవారం లోగా ఇవ్వాలని ఆదేశించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం అక్టోబర్ 2వరకు నిర్వహించడం జరుగుతుందనీ ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మల్టి పర్పస్ వర్కర్లకు వైద్య వైద్య పరీక్షలు, భీమా పాలసీలు చేయించి బ్యాంకు అకౌంటుకు అనుసంధానం చేయించాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పానగల్ ఎంపీడీఓ గోవింద రావు, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.



జీవనజ్యోతి సురక్ష యోజన బీమా పాలసీలు చేయించుకోవాలి
మున్సిపల్ కార్మికులకు సూచించిన జిల్లా కలెక్టర్

జిల్లాలోని పారిశుధ్య కార్మికులు అందరూ జీవన జ్యోతి, సురక్ష యోజన భీమా పాలసీలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 162 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, భీమా చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టులు వచ్చాక అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు అందరూ వైద్యపరీక్షలు చేయించుకొని భీమా పాలసీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరీక్షలు, భీమా సౌకర్యం పారిశుధ్య కార్మికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మున్సిపల్ చైర్ పర్సన్ పి. మహేష్ మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే వనపర్తి జిల్లా ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. అందుకే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య నిమిత్తం ప్రతి నెల హెల్త్ క్యాంపు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వి.కృష్ణ, కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు, లీడ్ బ్యాంక్ సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

నవతెలంగాణ పానగల్

ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్య అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు మండల కేంద్రంలో, పాటు బండపల్లి గ్రామంలో శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ అధికారులు సందర్శించారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం భాగంగా డే డే కార్యక్రమాన్ని పాల్గొన్నారు పాన్గల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు అనంతరం బండపల్లి గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు రోజువారీగా పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికుల సేవలను మరో రాదని వారు ఉన్నారు వారి సేవలను గుర్తించి భీమా ఇన్సూరెన్స్ చేసుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో పాన్గల్ ఎంపీడీవో గోవింద రావు, ఆ గ్రామాల పాఠశాల చైర్మన్ గ్రామ కార్యద ర్శులు ఆశ వర్కర్, అంగన్వాడీలు, పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- పెబ్బేరు



తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పెబ్బేరు శాఖ మహాసభ శుక్రవారం కాలనీలో ఉన్న హమాలీ ఆఫీసులో మహాసభ నిర్వహించారు. ముందుగా సీపీఐ(ఎం) జండాను సీపీఐ(ఎం) మాజీ ఎంపీ టీసీ సీనియర్ నాయకులు జి బాలయ్య ఎగురవేశారు. అనంతరం మహాసభలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్య దర్శి ఎం డి జబ్బార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తి ఆ విఫలమైందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఒకటి మాత్రమే అమలు చేశారన్నారు. ఏకకాలంలో రైతులకు రుణ మాఫీ రెండు లక్షల చేస్తామని చెప్పి అనేక కొరివిలు పెట్టిందన్నారు. దీనితో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలి పారు. వెంటనే రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరా టాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు పెబ్బేరు పట్టణంలో ఉన్న సంత స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ చేస్తున్నారని వెంటనే ఆ స్థలాన్ని ప్రభుత్వం వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, పెబ్బేరు శాఖ2వ మహాసభలో తిరిగి మళ్ళీ కార్యదర్శి ఎండి పెద్దకాజా ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ జి బాలయ్య, దేవన్న ,వెంకటస్వామి, ఉషన్న, చంద్రశేఖర్ ,హుస్సేన్ ,బాలపేరు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆత్మకూర్ : అమరచింత మండల పరిధి .లోని సింగంపేటలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే, స్వచ్ఛత హిసేవా కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో మురికి కాల్వలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు వైద్య సబ్ యూనిట్ అధి కారి కేశవులు ఆరోగ్యసూపర్వైజర్ సురేందర్ గౌడ్, సిబ్బంది తౌఫిక్, కార్యదర్శి శంకర్ అంగన్వాడీటీచర్ ప్రమీలమ్మ పాల్గొన్నారు.

ఒకే నల్లాకు.. రెండు బిల్లులు వసూళ్లు సరికాదు.!

- కంప్యూటర్లో నమోదు చేయలేదని దోపిడీ
- ఆ డబ్బులను లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి



ఒకే నల్లాకు రెండు బిల్లులను వసూలు చేసే పద్ధతిని మానుకోవాలని, వసూలైన రెండో నల్ల బిల్లులను తిరిగి లబ్దిదారులకు చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో నల్లా బిల్లులు ఒకే బిల్లును రెండుసార్లు వసూలు చేస్తు న్నారని,ఆ బిల్లులను తిరిగి వాపుసు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక సంస్థల అడిషనల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రము అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగి స్తూ వనపర్తి పట్టణంలో గత 15 సంవత్సరాల నుండి బిల్లులు వసూలు చేసి ఆ బిల్లులను కంప్యూటర్లో నమోదు చేయలేదన్నారు. అందువల్ల 17 సంవత్సరాల బిల్లులు చెల్లించాలని ఇంటి యజమానుల నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నారన్నారు. ఎవరితోనైతే పాత బిల్లులు భద్రపరిచారో వారికి మాత్రమే తగ్గించి బిల్లు తీసుకుంటున్నారన్నారు. రసీదులు భద్రపరచని వారితో మొత్తం బిల్లులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.దీనిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తు న్నదని స్పెషల్ జిల్లా కలెక్టర్ కు డిబేట్ చేయగా స్పెషల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంటనే వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ బిల్లులను రెండుసార్లు వసూలు చేస్తే పాత బిల్లులు తెచ్చి వాపసు డబ్బులు వసూలు చేయాలన్నారు.మున్సిపల్ కమిషనర్ మాట్లాడు తూ వారం రోజులు టైం ఇవ్వండి చెక్ చేస్తామని, చెక్ చేసి సరి చేస్తామన్నారని తెలిపారు. అలా చేయకపోతే వేల రూపాయలు ప్రజలు దోపిడీకి గురవు తున్నారన్నారు. కాబట్టి దశలవారీగా ఉద్య మాలు నేర్పించేందుకు సిద్ధం కావాలని పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డి కురుమయ్య, పట్టణ కమిటీ సభ్యులు ఎం పరమేశ్వర చారి మాట్లాడుతూ పరమేశ్వర చారి 2010 నుండి 2018 వరకు బిల్లులు చెల్లించిన మొత్తం 20,100 చెల్లించాలన్నారు. బిల్లు ఇచ్చారని ఆ బిల్లులు ఆధారాలు పెట్టుకుని భద్రపరిచిన బిల్లుల ను చూపిస్తే అప్పుడు తగ్గించి ఇవ్వాలని సూచించారని పరమేశ్వరాచారి వాపోయారు. ఇది తనకు ఒక్కడికే కాదని, పట్టణ ప్రజలకు అందరికీ ఇదే పద్ధతిలో దోపిడీ జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021 వరకు 100 రూపాయలు వసూలు చేయాల్సి ఉంటే 150 రూపాయల చొప్పున నెలకు దాదాపు ఏడున్నర సంవత్సరాల నుంచి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దోపిడీని అరికట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డి కుర్మయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, సీనియర్ నాయకులు నందిమల్ల రాములు, జి బాలస్వామి, రాబర్ట్, రత్నయ్య, ఎం మన్యం తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | సెప్టెంబర్ 28, 2024 | www.navatelangana.com

గ్రామీణ విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదగాలి

• ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



నవతెలంగాణ-అచ్చంపేట

గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. పట్టణంలోని జడ్పీహెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో టోర్నమెంట్, సెలక్షన్‌లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలతోనే మానసిక సాగరకంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. సాయినగర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు అదన పు గదుల నిర్మాణం కొరకు రూ.60లక్షలు, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం కోసం రూ.60లక్షలు మంజూరు చేస్తూ కలెక్టర్ ప్రొసీడింగ్ ఇచ్చారన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులు అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఉపయోగించుకోవాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో రాజీవ్ గాంధీ మినీ స్టేడియాన్ని ఏర్పాటుకు పై లెట్ ప్రాజెక్టుగా మూడు మండలాలను ఎంపిక చేశామన్నారు.

మండల విద్యాధికారిగా జీవన్ కుమార్

నవతెలంగాణ-అచ్చంపేట

మండల విద్యాధికారిగా జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాల జీహెచ్ఎం జీవన్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ పూజిత, సీఆర్‌పీ స్వాతి, తిరుపతియ్య తదితరులున్నారు.

నూతన ఎంఈఓగా సి.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

మండల నూతన విద్యాధికారిగా సి.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మండల విద్యాధికారిగా పనిచేసిన చంద్రుడు నాయక్ చేతుల మీదుగా చార్జ్ తీసుకున్నారు. ఇటీవల తెలంగాణ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇప్పటివరకు మండల నోడల్ అధికారిగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డిని నూతన మండల విద్యాధికారిగా నియమించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుజీవన్ రెడ్డి, నరహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ కార్మికులందరికీ దసరా బోనస్ ఇవ్వాలి'

నవతెలంగాణ-బిజినేపల్లి

కాంగ్రెస్ కార్మికులందరికీ దసరా బోనస్ ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మండలంలోని కారుకొండ గ్రామంలో పరిశుద్ధ కార్మికుల సమస్యల ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, మల్లేష్, కొండమ్మ, చిన్నయ్య, చెన్నమ్మ దానయ్య, మండల, భవన నిర్మాణ, కార్యదర్శి వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

'బుద్ధారం మురహరి సోషల్ మీడియా బ్లాక్ మెయిలర్'

నవతెలంగాణ-బిజినేపల్లి

బుద్ధారం మురహరి సోషల్ మీడియా బ్లాక్‌మెయిలర్ అని మదారి కురువ/మదాసి కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మే సత్తయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుద్ధారం మురిహరి అనే వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సంఘంలో సమన్వయ కర్త ఉంటూ సంఘం పేరు చెప్పుకుంటూ, కండువాలు జెండాల పేరుతో లక్షల డబ్బులు వసూలు చేసుకున్నాడన్నారు. అది గమనించిన కులస్తులు, కమిటీ సభ్యులు తనని, రాష్ట్ర కమిటీలో తీసేశారన్నారు. అందుకుగాను బంగారి పర్వతాలు, తనని రాష్ట్ర కమిటీలోకి వెళ్లి తీసేశాడని, బంగారి పర్వతాలుపై కక్ష సాధింపుతో తన వ్యక్తిగత విషయాలపై, తన వ్యాపారాలపై, తన సంఘంలో, రాజకీయంగా, ఎదగనీయకూడదనే ఉద్దేశంతో, ప్రతినిత్యం, బంగారి పర్వతాలును ఇబ్బంది పెడుతున్నాడన్నారు. విలేకర్ల సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురువ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కొల్లూరు వేణుగో పాల్, మదిరే తిక్కన్న, రాష్ట్ర నాయకులు కత్తి ఆంజనేయులు, కత్తి చిన్న భాస్కర్, లింగమూర్తి, కృష్ణయ్య క్యామ నరసింహ, తదిరులు పాల్గొన్నారు.

హైడ్రాను జిల్లాకు తెచ్చి చెరువులను రక్షించాలి : బీఎంపీ

నవతెలంగాణ-కందనూలు

జిల్లాకు హైడ్రాను విస్తరింపజేయాలని బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న కేసరి సముద్రంను, నాగనూల్ చెరువులలో కొందరు అక్రమ కట్టడాలు, వెంచర్లు, ఫామౌజులు కడుతూ కబ్జా చేస్తూ చెరువుల విస్తీర్ణాన్ని తగ్గిస్తున్నారన్నారు. అదేవిధగా తాడూరులోని చింతకుంట, కొత్త చెరువు జిల్లాలోని వివిధ గ్రామాలలో ఉన్న చెరువులు అక్రమానికి గురౌతున్నాయన్నారు. కార్యక్రమంలో బీఎంపీ అసెంబ్లీ ఇంచార్జ్ నరిగె నరెందర్, జిల్లా కన్వీనర్ కల్మూరి శేఖర్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

'మంచినీటిని అందించడమే లక్ష్యం'

నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ మున్సిపాలిటిలో మంచినీటిని అందించడానికి యుద్ధ ప్రాతిపదికన గతవారం రోజుల నుండి జరుగుతున్న మిషన్ భగీరథ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు పరిశీలించారు. శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఉదయం 6గంటల నుండి మున్సిపాలిటి జోన్‌లో ఉన్న గంగమ్మ గుడి దగ్గర గల ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా పంపిణీ అవుతున్న నీటి సరఫరాను పరిశీలించారు. అక్కడ పలు సమస్యలను గుర్తించి మిషన్ భగీరథ కాంట్రాక్టర్‌లకు సూచనలు చేసి అట్టి పెండింగ్ పనులను పూర్తి చేసి వారం రోజులలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ రహీం పాష, శ్రీదేవి గౌతం గౌడ్, కర్నె అలివేలు వాసు, అవుట స్వామి, కర్నె శివగారు, దిలీప్ శెట్టి, జిల్లా అధికారి డీఈ శ్రీనివాస రావు, జేఈ షబ్బీర్, మున్సిపల్ ఏఈ హేమలత సిబ్బంది పాల్గొన్నారు.

సీతాఫలాలకు వేలం పాట

తాడూరు : సీతఫాలాలకు వేలం పాట లచ్చిరాం తండ గ్రామపంచాయతీలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. తాడూరు మండలం ఎంపీడీఓ బ్రహ్మాచారి సందర్శించి మాట్లాడారు. పల్లె ప్రకృతి వనంలో పండ్ల, పూల తోటలు పెంచి గ్రామపంచాయతీకి నిధులు సమకూర్చవచ్చున్నారు. నాటిన సీతాఫలం మొక్కలకు కాసిన సీతాఫలం తెప్పె గ్రామపంచాయతీలోని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వేలంపాట వేశారు. ఈ వేలంపాటలో జరుపులవత్ లక్మణ్ నాయక్ పాల్గొనికి రూ.1260కు దక్కించుకున్నారు. ఇందులో గ్రామ ప్రజలు కే.కురుమయ్య, భరత్, రవి, రాములు, చందర్, రమ్య, రాయుడు, ఎండీ.మైబూబ్ అలీ, గ్రామాధికారులు జి.వీరచారీ, పంచాయతీ సెక్రటరీ భాగ్యశ్రీ, అంగన్వాడీ టీచర్ పద్మ ఆశ వర్కర్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పెద్దకొత్తపల్లి : ప్రతి ఒక్కరూ బ్యాంకు ఇన్సూరెన్స్ సేవలను సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబానికి కొండంత అండగా ఉంటుందని ఏపీజీవీబీ కల్వకోల్ బ్యాంకు మేనేజర్ వీరాంజనేయులు వినియోగదారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలోఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామీణ బ్యాంకులో శేషమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించింది. వారి కుటుంబానికి రూ.20లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ సురేష్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ జి.పూర్ణచంద్ర, శ్రీనివాస్ రెడ్డి, క్యాషియర్ గోపీనాథ్, గ్రామ మాజీ ఎంపీటీసీ కోళ్ల యేసయ్య, మాజీ ఉపసర్పంచ్ చటమోని వెంకటస్వామి, బ్యాంకు సిబ్బంది, కళా జాతర బృందం సభ్యులు విజయ్, మహేష్, తేజ పాల్గొన్నారు.

'ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేంకు కృషి చేయాలి'

వెల్దండ : పాఠ్యాంశాలలోని అన్ని అంశాలను పిల్లలకు బోధించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిచ్చేందుకు కృషి చేయాలని వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఏఎస్ శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో కొట్ర పాఠశాల జీహెచ్ఎం ప్రేమ కుమారి, బొల్లంపల్లి జీహెచ్ఎం శ్రీనివాస చారి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, రిసోర్స్ పర్సన్ శోభన్‌బాబు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

రేపు విద్యా సదస్సు అభినందన సభ

కందనూలు : డీటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం క్రౌన్ ఫంక్షన్ హాల్ మహబూబ్‌నగర్‌లో విద్యా సదస్సు అభినం దన సభ నిర్వహించున్నట్లు తెలిపారు. ఈ విద్యా సదస్సుకు ప్రొఫెసర్ జి.హర గోపాల్, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమయ్య, లింగారెడ్డి, అధ్యాపక జ్వాల సంపాదకులు డాక్టర్ గంగాధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, పూర్వ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉద్యోగ ఉపాధ్యాయ, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొంటారు. మారుతున్న సమాజం-ప్రజాస్వామిక విలువలు-విద్యారంగం-మన కర్తవ్యం అంశంపై ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతారు. మధ్యాహ్నం డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.శ్రీశైలం ఉద్యోగ విరమణ అభినందన సభ ఉంటుంది.

మిషన్ భగీరథ నీటిపై ప్రజల్లో నమ్మకం కలిగించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట



ఇంటింటికి సరఫరా చేస్తున్నా మిషన్ భగీరథ నీటిపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నడింపల్లి రైతు వేదికలో నీరు సహాయకుల శిక్షణలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ పల్లెలలో మారుమూల గ్రామాలలో తాగునీటి సమస్యలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు ప్రజలు తాగడం లేదు. అధికారులు గ్రామాలలో అవగాహన కల్పించి భగీరథ నీరు గురించి చెప్పాలన్నారు. పైపులైన్ల లీకేజీలు నివారించాలని, బోరు మోటర్ నిర్వహణ, చేతిపంపుల మరమ్మత్తులపై మూడు రోజులుగా సరఫరా సహాయకులకు శిక్షణ జరుగుతుంది. డీఈ హేమలత మాట్లాడుతూ నీళ్లలో మూడు రోజులు కచ్చితంగా శుభ్రం చేయాలని, క్లోరినేషన్ పరీక్షల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు సురక్షితమని ప్రజలకు చెప్పాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సరఫరా సహాయకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిరోధానికి యువత కృషి చేయాలి

• కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-కందనూలు

మాదకద్రవ్యాల నిరోధానికి యువత కృషి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కసారి యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన తర్వాత జీవన శైలి మారిపోయి, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను మర్చిపోతారన్నారు. ప్రస్తుతం సమాజాన్ని అల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు పట్టి పీడిస్తున్నాయని, వాటికి దూరంగా ఉండేలా యువత, పెద్దలు కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల నిజమైన ఆనందాన్ని కోల్పోవడం, వాటిని సంపాదించడానికి సమయాన్ని వినియోగించడం, కోపంగా, దురుసుగా ప్రవర్తించడం, వాటి ప్రభావంలో ప్రమాదాలకు గురవుతారన్నారు. విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యంతో వెళ్తున్న క్రమంలో ఏమాత్రం పెడదారిన వెళ్లినా వారి జీవితాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, దీనిని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు.మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉన్నప్పుడే నవసమాజం నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వాడకం నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే యాంటీడ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని ఎస్పీకి సూచించారు. మత్తు పదార్థాల మీద ప్రజలకు అవగాహన సదస్సులు విస్తృతంగా చేపట్టాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ యంత్రాంగం మాదకద్రవ్యాల నియంత్రణపై పటిష్ఠ చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొల్లాపూర్‌లో పెద్ద అవగాహన కల్పించామని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణాను గుర్తించి అధికారులు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్తే పూర్తిస్థాయిలో గంజాయిని నియంత్రించవచ్చన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంలో లేవని, పోలీస్ శాఖ గంజాయి నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవి నాయక్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ ఉద్యమనేత కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజీమ్ అలీ అప్సర్, పీడీ డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు, పద్మశాలి సంఘం నాయకులు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, సభ్యులు నిరంజన్, కుమారస్వామి, రామకృష్ణ, శేఖర్ గంగాధర్, పాలాది మహేష్, శ్రీనివాసులు, కంది కొండ మోహన్, కలెక్టరేట్ సూపరిండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్ అలీ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకను జిల్లా పోలీస్ సూపరిండెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : బీసీ విద్యార్థి సంఘం నాయకుడు అమరగిరి భరత్ యాదవ్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని గాయత్రి కళాశాల ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గాయత్రి కళాశాల విద్యార్థులు నవీన్, రాజేష్, కార్తీక్, నాని పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎల్కే మోహన్, కార్యాలయ సిబ్బంది కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్, ఆర్ఐ వెంకటేష్, ప్రసన్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : స్వాతంత్ర సమర యోధుడు, ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీకాంత్, ఉదయ్, రామ్ చందర్, శ్రీలత, అనిత, భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

ఊరుకొండ : మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపుజీ 109 వ జయంతి సందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య అధ్యక్ష తన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తి : పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, నాయకులు గోపాల్, దుర్గా ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పౌష్టిక ఆహారంతో భవిష్యత్తుకు బలం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-బల్మూరు

గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవడం ద్వారా తల్లితో పాటు బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని.. పౌష్టిక ఆహారం తీసుకోవడంతో భవిష్యత్తుకు బలం చేకూర్చిన వారం అవుతామని, నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చి దిద్దుతామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం బల్మూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం అచ్చంపేటలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖతో పాటు పోషణ అభియాన్ కూడా ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.మహిళల సంక్షేమంతో పాటు పోషక ఆహారం తీసుకోవడం ప్రతి ఒక్కరు ముఖ్యంగా మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోషక ఆహారం అంటే మహిళలు పెద్దగా ఊహించుకోరాదని తమ గ్రామాలలో చుట్టుపక్కల వ్యవసాయ పొలాలలో దొరికే ఆకుకూరలు, కూరగాయలు విరివిగా తీసుకోవడమేనన్నారు. రాష్ట్రంలో ప్రతి అంగన్వాడీ కేంద్రానికి పక్కా భవనం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని త్వరలోనే సంబంధిత మంత్రి సీతక్క ప్రారంభిస్తారన్నారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. లేనిచో చట్టప రమైన చర్యలకు మీరు గురవుతారన్నారు. బాల్య వివాహాలతో సరైన శారీరక పెరుగుదల లేక అనేక వ్యాధులకు, అనారోగ్యాలకు గురవుతారని, పిల్లలు కూడా సరైన ఎదుగుదల లేకుండా ఉంటారని వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రాజెక్టు పరిధిలోని అంగన్వా డీ కేంద్రాలలో దొరికే పదార్థాలతో ఆకుకూరలు, పిండి పదార్థాలు వంటివి ప్రదర్శనలో ఉంచారు. బాలామృతంతో కేకు తయారు చేసి ఎమ్మెల్యేచే కేకును కట్ చేయించారు. బల్మూరు ప్రాజెక్టు వారు నిర్వహించిన పోషణ మాసోత్సవం ఎంతో ప్రశంసనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, అదనపు వైద్యాధికారి తారాసింగ్, జిల్లా ఐసీడీఎస్ పీడీ రాజేశ్వరి, బల్మూరు ప్రాజెక్టు సీడీపీఓ దమయంతి, పోషణ అభియాన్ మండల కో-ఆర్డినేటర్ పార్వతి, సూపర్వైజర్లు నిర్మల, భారతి, బల్మూరు, లింగాల, ఉప్పునుంతల మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఐఎస్ఐ మార్క్ ఉన్న విత్తనాలు మాత్రమే కొనాలి

• జిల్లా లీగల్ అథారిటీ కార్యదర్శి జి.సబిత



నవతెలంగాణ - తెలకపల్లి

రైతులు గుర్తింపు పొందిన డీలర్ల వద్ద ఐఎస్ఐ మార్క్ ముద్రించిన విత్తనాలు, ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ అథారిటీ కార్యదర్శి జి.సబితా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లపల్లిలో రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు, ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ వ్యాపారస్తుల దగ్గర విత్తనాలు, ఎరువులు కొన్నప్పుడు రసీదు పొందాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు అయితే వినియోగదారుల ఫోరంలో కేసు వేసుకుని నష్టపరిహారం పొందొచ్చన్నారు.భూములు ప్లాట్లు కొనేముందు వాటిని ముందుగా పరిశీలించి సక్రమంగా ఉంటేనే కొనుగోలు చేయాలన్నారు. సమాజంలో భూతదాల వల్ల అక్కా చెల్లెల్లు, అన్నదమ్ముల మధ్య ఘర్షణలు ఏర్పడుతున్నాయని తద్వారా ఆత్మీయ అనుబంధాలు పల్చబడి క్రిమినల్ కేసులు అవుతున్నాయని అలాకాకుండా కుటుంబ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవడం కోసం ప్రయత్నం చేయాలన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాజీ అయ్యే కేసులు, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవాలన్నారు.అనంతరం గ్రామ పరిసరాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ న్యాయమూర్తి పి.మౌనిక, న్యాయవాదులు అలవెందర్ గౌడ్, మధుసూదన్ రావు, శ్యాంప్రసాద్ రావు, శ్రీనివాస్ రెడ్డి, రామచందర్, శంకర్, దయానంద్, రమేష్, జగదీష్, ఎస్సై బి.నరేష్, గ్రామ కార్యదర్శి పరిజాన బేగం, కేశవరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో టీఎస్ యూటీఎఫ్ నాయకుల నిరసన



కొల్లాపూర్ రూరల్ : అశాస్త్రీయమైన సర్దుబాటు జీవో 25ను సవరించాలని, సర్దుబాటుకు ముందే బదిలీ అయిన ఎస్‌జీటీలను రిలీవ్ చేయాలని, అప్పీల్స్‌ను సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కొల్లాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయ సమావేశంలో నిరసన చేశారు .అనంతరం టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ మాట్లాడుతూ అసంబద్ధ జీవో 25 వలన ప్రాథమిక విద్య కుంటుపడుతదన్నారు. ప్రాథమిక విద్యకు పునాది ప్రాథమిక పాఠశాలలని, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికొక టీచరు ఉండాలన్నారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలని, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20గా నిర్ణయించాలని, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మీడియం వారీగా లెక్కించాలని, అదనపు ఉపాధ్యాయులను 1:30 నిష్పత్తిలో లెక్కించాలని, 2021 ఆగస్టులో ఏకపక్షంగా ఇచ్చిన హేతుబద్ధీకర ణ జీవో 25 పట్ల సర్వత్రా వ్యతిరేకత రావటంతోనే అమలు చేయకుండా నిలిపివేశారని, ఇప్పుడు అదే జీవోలోని నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయటం వలన పాఠశాలలకు నష్టం కలుగుతుందని, పలు పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి మూసివేతకు దారితీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్, జిల్లా నాయకులు ఖుర్షాన్ అలీ, శ్రీరాం నాయక్, చందు, క్రాంతికుమార్, మూర్తి, శం కర్, హనుమంతు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

• అదనపు వైద్యాధికారి తారా సింగ్



నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించి ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలని అదనపు వైద్యాధికారి తారా సింగ్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి అవసరమైన రోగులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ ఉండాలన్నారు. సీజనల్ ప్రబలకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండలంలోని అనంతవరం గ్రామ ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనికి చేశారు. గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సరైన పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షయ వ్యాధి వైద్య శిబిరంలో ఎంతమందికి పరీక్షలు నిర్వహించింది తెలుసుకున్నారు. పరీక్షల అనంతరం వారికి పూర్తి సహకారం అందించి వైద్య సిబ్బంది నయమయ్యేలా చూడాలని తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, సూపర్వైజర్ వెంకటమ్మ, ఉమా, నర్సింగ్ ఆఫీసర్ హైమావతి, సిహెచ్ విజయ్ కుమార్, సీతా, లక్ష్మీ, యశోద, రెడ్యానాయక్, హెల్త్ అసిస్టెంట్లు సోమాని, శక్రు హాథిరామ్, ఆశలు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం

• సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ అన్నారు. మండలంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి సీపీఐ(ఎం) నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీ(ఎం) మండల నాయకులు ఎస్.హనుమంతు, తిమ్మస్వామి, రాజు గుండమ్మ, రమణ, పద్మ, కృష్ణయ్య, ఖాదర్ భాష, కృష్ణ పాల్గొన్నారు.

కొల్లాపూర్ : భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లకు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించి స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు డి.శేఖర్ అన్నారు. శుక్రవారం భగత్ సింగ్ 117 వ జయంతి కుడికిల్ల గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సాయి, యశ్వంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌పై పాటల సీడి ఆవిష్కరణ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

యువతను మాదకద్రవ్యాల బారినుండి కాపాడుటకు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శుక్రవారం పాటల సీడీ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో యువత డ్రగ్స్ బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నారని ఎస్పీ సూచించారు. డ్రగ్స్ తీసుకొని యువత ఎలా మారుతూ, ప్రవర్తిస్తున్నారని వివరించేలా మీసాల రాముతో పాట రాయించారు. త్వరలో వీడియో పాటను విడుదల చేస్తామని, అన్ని గ్రామాలలోని యువతకు చేరేలా చూడాలన్నారు. దేశ భవిష్యత్తును కాపాడే యువతను మనం కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు.

సీపీఐ(ఎం)లో చేరిక

కోడేరు : మండల పరిధిలోని తీగలపల్లిలో శుక్రవారం సీపీఐ(ఎం) ఆక్సిలరీ శాఖ కార్యదర్శిగా నీరడి రవి ఎన్నికయ్యారు. సభ్యులుగా నీరడు శేఖర్, రాములు, ఏ.రేణయ్యా, ఆకనమోని లింగం, ఎండి.అల్లాజీ, పబ్బతి మంతయ్య, కోరమోని మల్లేశు, సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి నరసింహ సీపీఐ(ఎం)ఆశయాలు, లక్ష్యాలను సభ్యులకు వివరించారు.

గ్రామస్తులకే చైర్మన్ పదవి ఇవ్వాలి

• దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి.

నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పదవి ఊరుకొండ పేట గ్రామస్తులకే ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఊరుకొండ పేట గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్థానికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఊరు.. మన గుడి.. మన చైర్మన్ అనే నినాదంతో ధర్నా చేపట్టామని.. చైర్మన్ పదవి ఉరుకొండ పేట స్థానికులకు ఇచ్చేవరకు ధర్నా విరమించేది లేదని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చైర్మన్ పదవి విషయంలో ఊరుకొండ పేట కాంగ్రెస్ నాయకులను గుర్తించి మనోహర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి ఈ ముగ్గురిలో ఏ ఒక్కరికి చైర్మన్ పదవి ఇచ్చిన మేము సమ్మతమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఉరుకొండ పేట కాంగ్రెస్ నాయకులు ఎంతగానో కష్టపడి పని చేశారని గుర్తు చేశారు. ఏది ఏమైనా ఊరుకొండ పేట గ్రామానికి చెందిన వారికే చైర్మన్ పదవి ఇవ్వాలని లేని పక్షంలో ధర్నా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో మనోహర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అంజయ్య గౌడ్, చంద్రయ్య, అశోక్, మన్సూర్, శ్రీశైలం, శ్రీను, సల్వాది నాగరాజు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి : ఎంపీడీవో కృష్ణయ్య

ఊరుకొండ : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యం కాపాడాలని ఎంపీడీవో ఈ.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులున్నారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ , మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో జరిగే విద్యార్థి మహాగర్జన సభకు నారాయణపేట జిల్లా కేంద్రం నుంచి విద్యార్థులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు బాల్‌రామ్ జెండా ఊపి విద్యార్థి మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవావారం జిల్లా కేంద్రంలోని బాయ్స్ హాస్టల్ విద్యార్థులు విద్యార్థి మహా గర్జనకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావలసిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెట్లు విడుదల చేయక పోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దాదాపు రూ. 8 వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 13 మండలాలు ఉంటే 3 మండలాలకు మాత్రమే రెగ్యులర్ ఎంఈఓ ఉన్నారని, మిగతా 10 మండలాలకు ఏ ఒక్క రెగ్యులర్ ఎంఈఓ లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కళాశాల హాస్టల్ లో శిథిలావస్థలో ఉందని, అద్దె భవనంలో కొనసాగుతున్న హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెరిగిన ధర లకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనార్టీ గురుకుల సమ స్యలను పరిష్కరించే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంను అమలు చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలో మరమ్మత్తులు చేయించాలని, పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పవన్, జిల్లా నాయకులు నరేష్, భాను,శ్రీకాంత్, వినోద్, సచిన్, శ్రీను, శ్రీశైలం, తిరుపతి, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అలీమ్



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పగిడిమరి అలీమ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పగిడిమారి గ్రామంలో మహాలక్ష్మిపథకంలో భాగంగా రూ.500లకు గ్యాస్ సిలిండర్‌కు సంబంధించిన ప్రొసీడింగ్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ప్రొసీడింగ్‌లు అందజేసినట్లు పేర్కొన్నారు. 6 గ్యారంటీలు అమలు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వరాజ్ గౌడ్ , హనీఫ్ , బాల్ రాజ్ , చౌకధర దుకాణం డీలర్ జయంత్ రెడ్డి , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట ఎంఈఓగా బాలాజీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల విద్యాధికారిగా జెడ్పీహెచ్ఎస్ బొమ్మన్‌పహాడ్ జీహెచ్ఎం బాలాజీ శుక్రవారం నారాయణ పేట మండల వనరుల కేంద్రంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయన్ని ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యాభివృదికి అందరూ సహకరించాలని కోరారు. పీఆర్‌టీయూటీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వై.జనార్ధన్ రెడ్డిని ఎంఈఓ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వై. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, సంఘం నాయకులు అందరం సమిష్టిగా కలిసి పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు ఎం.రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం. జనార్ధన్, గౌరవ అధ్యక్షులు మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్, నాయకులు శ్రీనివాస్, నరేష్, వెంకటేశ్వర్లు, గోపాల కృష్ణ, సుదర్శన్, శ్రావణి, ఎంఆర్సీ సిబ్బంది నారాయణ పవర్, సీఆర్పీ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు ఎంఈఓగా బాలకిష్టప్ప ..

మద్దూరు ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన పెదరిపాడ్ జీహెచ్ఎం బాల కిష్టప్పను శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో రాష్ట్ర భాషో ఉపాధ్యాయ సంస్థ ఎస్‌పిఎల్‌టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నారా యణ పేట జిల్లా అధ్యక్షులు ఎల్.యశ్వంత్, భాషోపాధ్యాయులు సుధాకర్, రేణుక, సుదర్శన్,అనంతయ్య,శ్రీకాంత్,షణ్ముశ్రీ,బందెప్ప,బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా ఎంఈఓకు సన్మానం



నవ తెలంగాణ- క్రిష్ణా

కృష్ణ మండల కేంద్రానికి నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన నిజముద్దీన్‌ను శుక్రవారం మండలానికి చెందిన బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల బలపేతానికి, పాఠశాలను పర్యవేక్షించి మెరుగైన విద్య ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, బీఎస్పీ మండల అధ్యక్షులు నేరటి మల్లికార్జున్, కర్కు బసరాజ్, కృష్ణ, అనిల్ కుమార్, రవి, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



నవ తెలంగాణ- క్రిష్ణా

కృష్ణ మండల పరిధిలోని హిందూపూర్ లోని ప్రాథమికోన్నత పాఠశాలను క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు గణేష్‌సింగ్ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయా తరగతుల విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠ్యాంశాలను చదివించారు. ఎప్పటి పాఠ్యాంశాలను అప్పుడే చదివితే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చుని విద్యార్థులకు సూచించారు. మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని గణేష్ సింగ్ పేర్కొన్నారు. పాఠశాల హెచ్ఎం ఎమ్మార్ అజయ్, ఉపాధ్యాయులు జ్యోతి, ఉమేష్, హనుమదాస్, ప్రశాంతి, శివరాజ్, కస్తూరి ఉన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి : సీఐటీయూ



నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సెప్టెంబర్ 28న జరిగే జిల్లా కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు వద్ద ఈ నెల 28న (శనివారం) జరిగే ధర్నాలో ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు,108, 102,104 సిబ్బంది, విద్యుత్, విద్యా, తహసీల్దార్, మండల పరిషత్, మునిసిపల్, ఉపాధి హామీ, ఐకేపీ తదితర కార్యాలయాల్లో పనిచేసే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజ నూర్ ఆంజనేయులు, జోషి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు.. ధాన్యాన్ని సేకరించాలి : కలెక్టర్





నవతెలంగాణ - నారాయణపేట

ఖరీఫ్ వానాకాలం 2024 కు గాను నిర్దేశించిన లక్ష్యం మేరకు..కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ వానాకాలం సీజన్ కు గాను జిల్లాలో వరి సాగు అం చనా, దిగుబడి గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, ఈ సారి సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం అదనంగా రూ.500 బో నస్ పెంచిందని కలెక్టర్ తెలిపారు. ఈసారి బోనస్ వస్తుండటంతో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఎంతో పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని సూచించారు. జిల్లాలో ఈ వానాకాలం సీజన్ కి 3.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ఉండ వచ్చని వ్యవసాయ అధికారులు అంచనా వేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కలెక్టర్‌కు తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలోనే కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఐకేపీ, సింగిల్ విం డో, మెప్మా ద్వారా జిల్లాలో దాదాపు100 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను అనుకూలమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని, ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పా లిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్నీ బ్యాగులు అందు బాటులో ఉంచుకోవాలని, అవసరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని సూచించారు. కాం టాలు, టార్పాలిన్లకు సంబంధించి మార్కెటింగ్ శాఖ అధికా రులు ఇచ్చిన నివేదికలు తప్పుగా ఉన్నాయని, వాటిని వెంటనే సరిచేసి పూర్తి స్థాయి నివేదికలు ఇవ్వాలని డీఎంఓను ఆదేశించారు. దాదాపు100 కొనుగోలు కేంద్రాలకు 3 వేల టార్పాలిన్లు అవసరం అవుతాయని చెప్పారు.కేంద్రాలలో సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో నిర్వా కులు జాగ్రత్తగా ఉండాలని, సన్నరకంకు బదులు దొడ్డు రకం కొనుగోలు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. అవసరమైతే వరి కొనుగోలు కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జిల్లాలో ప్రధానంగా ఐదు రకాల సన్న రకం వడ్ల సాగు ఉందని, అందులో మరీ ముఖ్యంగా బీ.పీ.టీ, ఆర్.ఎన్.ఆర్ సన్నరకం ధాన్యమే అధికంగా కేంద్రాలకు వస్తాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సమీక్షలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ దేవదాసు, జిల్లా సివిల్ సప్లై అధికారి సుద ర్శన్, ఆర్డీవో మేఘా గాంధీ, డీ ఎం ఓ బాల మణి,అడిషనల్ డీఆర్డీఓఅంజయ్య, సింగిల్ విండో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి ..

వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా నుంచి వీరసవర్కర్ చౌరస్తా వరకు ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే వాక్ తాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపీ ప్రారంభించారు. ర్యాలీగా సత్యనారాయణ చౌరస్తాకు చేరుకున్న అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ

వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటు పడు తున్నా మన్నారు. వృద్ధులైన తల్లి దండ్రుల బాధ్యత వారి పిల్లలదే అని, వృద్ధ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసు కోవాలని లేని పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకుం టామ న్నారు. వయో వృద్ధుల సంక్షేమం కోసం పాటుపడ తామంటూ ఆర్డీఓ మధుమోహన్ అందరితో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికా రిణీ జయ, ప్రభుత్వ ఉన్నత (గ్రౌండ్) పాఠ శాల హెచ్ఎం వేణు గోపాల్, విద్యార్థులు, సీడీపీఓ. వెంక టమ్మ, సూపర్ వైజర్,ఎఫ్ఆర్ఓ సాయి, అన్ని విభాగాల అధికా రులు, సిబ్బ ంది, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు, ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు, ఇన్‌మేట్స్, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు పాటుపడాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు పాటుపడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకలను వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస వరకు అంకితభావం, నిజాయితీగా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రశంసించారు. కేవలం తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్నారని, చట్ట సభల్లో గళమెత్తి తన పదవులను తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. ఆ మహనీయుడిని ఎంత పొగిడినా తక్కువే అవుతుందని, తెలంగాణ సమాజంలో జన్మించిన ఆణిముత్యం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అభివర్ణించారు. ఆయన త్యాగాలు, పోరాట పటిమను నేటి తరానికి తెలియజేసేలా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఖలీల్, కలెక్టరేట్ ఏవో జయసుధ, డీపీఆర్ఓ రషీద్, వసతి గృహాల వార్డెన్లు, కలెక్టరేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ మెయిన్ బజార్‌లోని హనుమాన్ మందిర్ వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ పితా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మనోహర్, యంగల్ విఠోబ, దివాకర్, గోరంట్ల రామకృష్ణ, గోరెంట్ల ఆనంద్ కుమార్, యంగల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీఓ



నవతెలంగాణ - మరికల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ కొండన్న అన్నారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే వస్తువులు వాడవద్దని, ఇంటింటికీ మొక్కలు నాటి పెంచాలని తెలియజేస్తూ, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో గోరువెచ్చటి నీళ్లు తాగాలన్నారు. మనం పరిశుభ్రంగా ఉండి, మన పక్కి ంటి వారిని కూడా పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛందంగా మన గ్రామాన్ని పరిశుద్ధం గ్రామంగా తీర్చిదిద్దుదామని అన్నారు. హోటల్ ,కిరాణం, యజమానులు, తమ చెత్తని, చెత్త బుట్టిలోనే వేసి తమ బాధ్యతను మరువవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్, పీ. రామకృష్ణారెడ్డి, దండురాములు, ఎల్. రాములు, జీ. మల్లేష్, జే. శ్రీనివాసులు, ఎస్. చంద్రశేఖర్, పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల్లో పీడీఎస్‌యూ ముందుంటుంది

- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పీడీఎస్‌యూ మాజీ అధ్యక్షులు ఎం.కాళేశ్వర్

నవతెలంగాణ - నారాయణపేట

విప్లవ విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ)ది ఘనమైన చరిత్ర ఉందని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పీడీఎస్‌యూ మాజీ అధ్యక్షులు ఎం. కాళేశ్వర్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లిరాము అన్నారు. శుక్రవారం పీడీఎస్‌యూ ఏర్పడి 50 వసం తాలు (1974 - 2024) అవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ నుంచి సత్యనా రాయణ చౌరస్తా, పాత బస్టాండ్ మీదగా ఎస్.ఆర్ గార్డెన్ వరకు విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించా రు. విద్యార్థి ప్రదర్శనలో అరుణోదయ కళాకారులు డప్పు దరువుతో, ఆట పాటలతో ధూమ్‌ధామ్ నిర్వహించారు. ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహి ంచిన 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభకు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ అధ్యక్షత వహించగా వక్తలు హాజరై మాట్లాడుతూ పీడీఎస్‌యూ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అనేక పోరాటాలు నిర్వహి ంచిందన్నారు. ఇంజినీరింగ్ విద్యలో కాంపి టీషన్ ఫీజులకు వ్యతిరేకంగా పోరాడిందని, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలని పోరా డిందని, బస్ పాసులు విద్యార్థుల సంఖ్యకు అను కూలంగా బస్సుల సంఖ్య పెం చాలని, అనేక రకాల విద్య రంగ సమస్యలపై ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు రాజీ లేని పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పాల మూరు యూనివర్సిటీని సాధించడంలో ముందు న్నదని, స్థానిక సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల ప్రభుత్వ పరం చేయాలని ముందుండి పోరాడి పీడీఎస్‌యూ విజయం సాధించిందని అన్నారు. సామాజిక అంశా లపై కులం, మతం పోవాలని కుల అణచివేతకు, మత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడుతు న్నదన్నారు. స్త్రీల పై నిత్యం జరుగుతున్న లైంగిక, అత్యాచా రాలను ఆపాలని స్త్రీ పురుష సమానత్వం కై పోరాడుచున్నదని, మనుషుల మధ్య ప్రతిదీ వ్యాపార మయమై ధనిక పేద అంతరాలు రోజురోజుకు విపరీతంగా పెరిగి పోతున్నాయని, దీనిని అరిక ట్టాలని పోరాడుతుందన్నారు. నేటి విద్యా విధానం సకల సమస్యలకు నిలయాలుగా మారి అశాస్త్రీ యమైనదిగా ఉందన్నారు. అశాస్త్రీయమైన విద్య రం గాన్ని వ్యతిరేకిస్తూ నిరంతరం పోరాడుతూ మతో న్మాదుల చే రాజ్యం, ప్రైవేట్ గుండాల చే విద్యార్థి రత్నాలు అమరుల య్యారన్నారు. పీడీఎస్‌యూ స్థాపకులు జార్జిరెడ్డి, జంపాల, చంద్రశేఖర్, ప్రసాద్, శ్రీపాద, శ్రీహరి, కోలాశంకర్, చేరాలు ఎందరో అమ రుల య్యారన్నారు. విద్యార్థులు పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పీడీఎస్‌యూ మాజీ నాయకులు దేవేందర్, అంబదాసు, రెడ్డప్ప, మోహన్, ప్రతాప్ ,మహేష్ ,అంజి ,నరసింహ, నయీం, కృష్ణా, బాలు, నరసింహ, వెంకటేష్ , శ్రీకాంత్, కృష్ణ ,రామ కృష్ణ కాశీ , నరేష్ , పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, జిల్లా సహా కార్యదర్శి గౌస్, కోశాధికారి వెంకటేష్, మహబూబ్ నగర్ జిల్లాఅధ్యక్షులు మారుతీ తో పాటు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.







జోనల్ స్థాయి ఫుట్బాల్ పోటీల్లో..

గురుకులం విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - ధన్వాడ

గద్వాల జిల్లా ఎస్ఆర్ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో గద్వాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన 68.వ జోగులాంబ జోన్ స్థాయి 17 సంవత్సరాల లోపు బాలుర అంతర్ జిల్లా ఫుట్బాల్ టోర్నమెంట్లో నారాయణపేట జిల్లా బాలుర జట్టు తరపున పాల్గొని మంచి ప్రతిభ కనబరిచిన స్థానిక కొండాపూర్ గిరిజన గురుకుల ఫుట్బాల్ క్రీడాకారులకు మొదటి బహుమతి గెలుపొందారని ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు. విద్యార్థులు ప్రతిభ కనబర్చడం పట్ల ప్రిన్సిపాల్ రాజారాం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి నరసింహులు , వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , సాంబయ్య నాయక్ , సుగుణాకర్, ఉపాధ్యాయులు , విద్యార్థులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి : సీడీపీఓ



నవ తెలంగాణ - ఊట్కూర్

సరైన పోషణ సరైన సమయంలో సరైన మేతాదులో తీసుకుంటే పోషణ లోపంతో రక్తహీనతతో పిల్లలు పుట్టారని ఐసీడీఎస్ సీడీపీఓ అన్నారు. పోషణ అభియాన్ మాసోత్సవంలో భాగంగా శుక్రవారం మండలంలోని పగిడి మారి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులకు అన్నప్రాసనం, గర్భిణులకు సీమంతం, పిల్లలు తల్లిదండ్రులకు పోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే బాలామృతం, ఫ్లేస్ తినిపించడం వల్ల పిల్లలు వయసుకు తగ్గ బరువు పెరగటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి విజయ్‌కుమార్ అంగన్వాడీ పర్యవేక్షకులు అంజలి, పర్యవేక్షకుల బృందం ,అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగిన వ్యక్తిని..

కాపాడిన పోలీసులు

నవ తెలంగాణ - క్రిష్ణా

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాన్‌దొడ్డి గ్రామానికి చెందిన తారేష్ భార్యాభర్తల గొడవల వల్ల అతను మనస్థాపానికి గురై దగ్గర్లో ఉన్న తన పొలం దగ్గరికి వెళ్లి పురుగుల మందు తాగి నేను చనిపోతున్న అని కృష్ణ పోలీసులకు సమాచారం అందించాడు. అప్రమత్తమైన కృష్ణ పోలీసులు వెంటనే సెల్ ఫోన్ లోకేషన్ ఆధారంగా ఆ వ్యక్తిని ట్రేస్ చేసి గ్రామ పెద్దలకు సమాచారం ఇచ్చి అతని పట్టుకొని మాగనూ రులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్ తెలిపారని కానిస్టేబుల్స్ రామ్ తేజ, భారత్ తెలిపారు. తారేష్ ప్రాణాలను కాపాడిన పోలీసులను ఆయన భార్య, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | సెప్టెంబర్ 28, 2024 | www.navatelangana.com



నేటి ధర్నాను జయప్రదం చేయండి : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న అన్ని రంగాల ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక న్యు హౌసింగ్ బోర్డులోని పార్కు వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు వర్కర్స్ ఔట్సోర్సింగ్ నాన్ పర్మినెంట్ కార్మికులు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు పెంచాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ఆర్థిక , పారిశ్రామిక విధానాలతో అన్ని రంగాల్లో ఒప్పంద , తాత్కాలిక ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగిందని అన్నారు. పనికి అనుగుణంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని అన్నారు. దేశ అత్యంత న్యాయస్థానం సైతం సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని , రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఒప్పంద తాత్కాలిక ఉద్యోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించిన ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ ధర్నా కార్యక్ర మానికి అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి తప్పక హాజరై ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న హైదారాబాద్‌లో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి సైతం హాజరై తమ వ్యతిరేకతకు ప్రభుత్వాలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న , కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మహేష్, లక్ష్మి , ప్రసాద్ , హరి , శంకర్ , సిదమ్మ , సురేష్, నరేష్ , పద్మ , తేల్లమ్మ , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లలు బడిలో ఉండాలి

- జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ ప్రియాంక



నవతెలంగాణ - గట్టు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. బడి బయటి పిల్లలు పాఠశాలలో ఉండేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి/ గట్టు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో గట్టు, కేటీ దొడ్డి మండలాలలో శుక్రవారం అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి/ గట్టు మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులు కాటన్ సీడ్ పనులకు వెళ్తున్నారని, హాజరు శాతం పడిపోతున్నందున ప్రత్యేకంగా డ్రప్ అవుట్ విద్యార్థులను చైల్డ్ లేబర్" టీమ్ లు ఏర్పాటు చేసి డ్రాపౌట్ పిల్లలను బడికి పంపాలని తొప్పెట్లమరుసు గ్రామంలోని ,,పత్తి పొలాల్లో పర్యటించి తల్లి దండ్రులకు పిల్లలను బడికి పంపాలని అవగాహన కల్పించారు. అదే విధంగా 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, పిల్లల భవిష్యత్తు కై కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసెస్ నిర్వహించి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఆమెతో పాటు ఎంఎడీవో చెన్నయ్య ఇన్చార్జి ఎంఈఓ నల్లారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆగస్టున్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక రహిత మండలంగా తీర్చిదిద్దుదాం

- మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్



నవతెలంగాణ - గట్టు

బాలకార్మిక రహిత మండలంగా తీర్చిదిద్దుదామని మాజీ వైస్ ఎంపీపీ విజయకుమార్ అన్నారు. ఎఫ్ బీ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల హక్కుల పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గట్టు మాజీ ఎంపీపీ మాట్లాడుతూ యువకుల పాత్ర కూడ బాలల హక్కుల పరిరక్షణలో చాలాముఖ్యం అన్నారు.యువత అనుకుంటే ఏదైనా సాధించ వచ్చునని అన్నారు. అలా మన గట్టు మండలం లో బాల కార్మిక రహిత మండ లంగా తీర్చిదిద్దాలన్నారు. అది యువత అనుకుంటే చేయ గలరన్నారు. మండలం వెనకబడలేదు.. అన్నింటిలో ముందుంటుందని అందరికీ తెలియ జేసేందుకు కృషి చేయాలన్నారు.పిల్లలను చదివించి భవిష్యత్తులో వారి కాళ్ళ మీద నిలబడేలా చేయాలన్నారు. ఇప్పుడున్న కాలం లో ప్రతి అవసరానికి చ దువు అవసరం, పంట పండించాలన్న చదువు అవసరం ఎందుకంటే పంట లకు వచ్చే రోగాలకు మందు కొట్టాలన్న మనకు తెలియాల్సి ఉంటుందన్నారు. ఈ మధ్య కాలం లో కాటన్ సీడ్ కు పిల్లలను చాలా మంది తల్లిదండ్రులు తీసుకెళుతున్నారని, ఎందుకంటే వారికి చదువు పట్ల అవగాహన లేదన్నారు. యువత తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కల్పించి పిల్లలను బడికి తీసుకు రావాలని కోరారు. చదువుకోవడం పిల్లల జన్మ హక్కు అని, 18 ఏళ్ల లోపు పిల్లలు ఏ పనిలో కూడా ఉండకూడదన్నారు. 18 ఏళ్ల లోపు బాల్య వివా హాలు చేయకూడదని, వీటిని ఉల్లంఘించినట్టయితే చట్ట రీత్య చర్యలు తప్పవన్నారు. బాలల హక్కుల చట్టాలపై యువత కు అవగాహన కల్పిం చారు. అనంతరం విద్యా వికాసం అందుకోవడంలో బాలి కలకు బాలు రకు సమాన అవకాశాలు ఉండాలనే పోస్టర్లను విడుదల చేశారు. పాఠశాల ఇన్చార్జి , పోలీస్ హెడ్ కానిస్టేబుల్ , ఎం వీ ఎఫ్ మండల ఇన్చార్జి సదానందం, ఆలూరు మాజీ సర్పంచ్ తిమ్మప్ప, వివిధ గ్రామాల యువతీ, యువకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు, కార్మికులపై దాడులకు ఖండన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ప్రైవేటు ఉపాధ్యాయులు, డ్రైవర్ కార్మికులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే టీచర్లపై బస్సు డ్రైవర్ల పై జరుగుతున్న దాడు లను తీవ్రంగా ఖండించారు. శుక్రవారం వారు తలపెట్టిన బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత లేక ఎలాంటి గుర్తింపు లే కుండా ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా విద్యను బోధిస్తున్నారని అన్నారు. విద్యార్థులను తమసొంత పిల్లలుగా భా వించి విద్యాబుద్ధులు నేర్పి వారి భవిష్యత్తుకు మార్గ దర్శకాలు చేస్తున్నారని అన్నారు. బస్సు డ్రైవర్లు సైతం సమస్యలను ఎదుర్కొంటున్నారని, కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక అనేక సమస్యలను ఎదుర్కొం టున్నారన్నారు.ఏమైనా సంఘటనలు జరిగితే సమగ్ర విచారణ జరిపి చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని లేదా చట్టబద్ధమైన పద్ధతుల ద్వారా బాధ్యులను శిక్షించాలని అన్నారు. భౌతిక దాడులు ప్రజాస్వామ్యంలో ఎన్నటికీ క్షమించరానిదని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి రక్షణగా ప్రభుత్వం ప్రత్యేక చట్టా లను రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

- కలెక్టర్ బీ. ఎం. సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని , మూడు తరాల ఉద్యమశీలిని ప్రదర్శిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన చూయించిన మార్గం ఇప్పటికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ అవరణలో జిల్లా వెనుకబడిన తర గతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమశీలి, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన ఎనలేని సేవ లను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, సాయుధ పోరాటం నుంచి రాజకీయ పోరాటం వరకు తన త్యాగ స్ఫూర్తిని చాటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన పట్టుదల, విశ్వాసం, తపన తెలంగాణ ప్రజలకు ఎప్పుడూ ప్రేరణగా నిలుస్తా యని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తి దాయకం కావాలని అన్నారు. ఆయన సేవలు తరత రాలకు మార్గదర్శకంగా ఉంటాయని, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు అనుసరిస్తూ జిల్లా అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ నర్సింగారావు, ఏ.ఓ. వీర భద్రప్ప, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ , ఇన్‌చార్జీ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్.సీ సంక్షేమ శాఖ అధికారి సరో జమ్మ, జిల్లా అధికారులు,కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్ర సాధనకు కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ : ఎస్పీ

స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ టీ.శ్రీనివాస రావు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకి తమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండాలక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని, శాసన సభ డిప్యూటీ స్పీకర్‌గా, ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. 1969 తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్ ఐలు వెంకటేష్, హరీఫ్, ఎస్సై రజిత , కార్యాలయ సూపరిం టెండెంట్స్ నయీం, నాగేందర్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీజీ కళాశాలలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి..

స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్ గద్వాలలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ విమోచనోద్యమంలో,తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలతో పాటు పలు సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఉద్యమాలు చేసి తన యావదాస్తిని సమా జానికి అర్పించారన్నారు. రాజకీయ పదవులను తృణ ప్రా యంగా త్యజించిన త్యాగ ధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఇలాంటి మహనీయుల సేవలు మరువలేనివని అన్నారు. మహనీయుల అడుగు జాడల్లో విద్యా ర్థులు ప్రయాణిస్తూ భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేయా లన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులుడాక్టర్ మంగళ గిరి శ్రీనివాసులు, డాక్టర్ గోపీనాథ్ రాథోడ్, డాక్టర్ మహే ందర్, మహమ్మద్‌రఫీ, లక్ష్మయ్య , విద్యార్థినీ, విద్యార్థినులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరిత రాణి ప్రిన్సిపాల్ ఎం.హృదయ రాజ్ ఆదేశాల మేరకు.. ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే ఎస్ డీ రాజు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీమ్ జిల్లా వాంకడీ గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో హైదరాబాదులోని అబిడ్స్ లోని పోస్ట్ ఆఫీస్ , కోటి లోని బ్రిటిష్ రెసిడెన్సి పై జాతీయ జెండాను ఎగరవేసి సంచలనం సృష్టించాడన్నారు. ఈయన 1952 లో ఆసిఫాబాద్ నుంచి ఎన్నికై హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడని,శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా పనిచేశారన్నారు. తెలంగాణ వాది, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయనేత, రాష్ట్ర చేనేత సహకార సంఘానికి కూడా ఎనలేని సేవ చేశారన్నారు. 96 సంవత్సరాల వయసులో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టాడని తెలిపారు.

గత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ అని నామకరణ చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి హ్యాండ్లూమ్ టెక్నాలజీ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ హ్యాండ్లూమ్ టెక్నాలజీ యూనివర్సిటీ అని పేరు పెట్టడానికి రాష్ట్ర క్యాబినెట్ ఈ మధ్యకాలంలో తీర్మానిం చడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో రాజగోపాల్ ,మహేష్, రాఘవేంద్ర ,రంగ స్వామి, భరత్ కుమార్ , శ్రీజ, సుప్రజ, విష్ణు ,అంజి ,శేఖర్, రంగ స్వామి ,అధ్యాపకేతర సిబ్బంది గోపాల్ ,రమేష్, , మోహన్, నరసింహ,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



గట్టులో..

గర్భిణులు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక



నవతెలంగాణ - గట్టు

గర్భిణులు, బాలింతలు , కిశోరబాలికలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక అన్నారు. మహిళా భివృద్ధి శిశు సక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి పోషణ్ అభయాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక పాల్గొని మాట్లాడుతూ వ గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలు మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆహారంతో పాటు ఆరోగ్యం, మంచి అలవాట్లు, పరిశుభ్రత పాటించాలన్నారు. పోషన్ బీ - పడాయి బీ లో భాగంగా మంచిగా చదవాలంటే మంచి ఆరోగ్యం, పోషణ అవసరం అవుతుందని కిషోర్ బాలికలు సూచించారు. సమతుల ఆహారం ప్రతి రోజు భోజనంలో ఉండేలా శ్రద్ధ చూపాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలు రక్తహీనత రాకుండా పండ్లు కూరగాయలు ఆకుకూరల తో పాటు ఐరన్ పుష్కలంగా పదార్థాలు ఐరన్ ఫోలిక్ మాత్రలు తప్పకుండా వాడాలన్నారు. కిషోర బాలికలు ఒత్తిడికి గురి కాకుండా చదువు పై దృష్టి సారించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, ప్రతిరోజు ఆకుకూరలతో పాటు పాలు, గుడ్డు ,రోజు ఒక్క పూట భోజనం అంగన్వాడీ సెంటర్ కే వచ్చి భోజనం చేయాలన్నారు.కిషోర్ బాలికలు అనీమియా నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. వెల్ బేబీ షో నిర్వహించి ఆరోగ్య వంతమైన ముగ్గురు చిన్నారులకు బహుమతులు మండల అధికారుల చే అందించారు. అనం తరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించి పోషణ ప్రతిజ్ఞ, చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య సీడీపీఓ నాగరాణి, నీతి అయోగ్ జిల్లా కోఆర్డినేటర్ అబ్జల్ , పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కళ్యాణ్ రెడ్డి, డాక్టర్ సూర్య ప్రకాశం , ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సంధ్య రాణి , వాసంతి , తాహేరా, పార్వతి , విమెన్ హబ్ నుంచి జోస్న నాగరాజు, అంగన్వాడీ టీచర్లు వెంకట్రావమ్మ, సుజాత, రాజేశ్వరి, ఉమామహేశ్వరి నారాయణమ్మ, అరుణ గట్టు మండల అంగన్వాడీ టీచర్లు,,ఆశా కార్యకర్తలు, గర్భిణులు , కిషోర్ బాలికలు , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఓబులోనిపల్లెలో స్వచ్ఛత హీ సేవ..



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి వసంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ఇంటి పరిసరా లలో నిల్వ ఉన్న నీటిని పారబోసి దోమలు నిల్వ ఉండ కుండా చూడాలన్నారు. ఆ నిల్వ నీటి వల్ల అందులో దోమలు పెరిగి విష జ్వరాలకు కారణమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి సురేష్, అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు, జీపీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐజ మున్సిపాలిటీ జ్యోతిరావు పూలే చౌరస్తా లో వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల, కుర్ని సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లయ్య, మద్దిలేటి , రాముడు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో.. బీఆర్ఎస్ నాయకులు

ధరూర్ : మండలంలోని బూరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కేశవ్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలు గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హోటల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు బసు హన్మంతు నాయకుడు పా ల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయన వెంట మోనేష్, తిరు మలేష్, ఎస్.రాము, రాజు నా యుడు, రాయపురం వీరేష్,తిమ్మప్పగౌడ్,కామేష్ పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ - గట్టు

స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో నూతనంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్గగా ఎన్నికైన గద్దగుండు బజారిని శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ క్యామ.వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ రాయపురం మహాదేవ్ డైరెక్టర్లు శాలువ,పూలమాలతో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



మొక్కజొన్న పంటను సాగు చేస్తే రైతులకు లాభం

నవతెలంగాణ - మరికల్

యాసంగి పంటలో మొక్కజొన్న పంట సాగు చేస్తే రైతులకు లాభసాటిగా ఉంటుందని పీజేటీ ఎస్ ఏ యూ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ నరేష్ కుమార్ ,డాక్టర్ సునీల్ కుమారులు అన్నారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మొక్కజొన్న పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు ముందుకు వచ్చి యాసంగి పంటలో మొక్కజొన్న పంటను తమ భూముల్లో సాగు చేయాలని సూచనలు, సలహాలను ఇచ్చారు.

ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దినకర్, అధికారి పరశురాం, వివిధ గ్రామాల రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నూతన తహసిల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి నూతన తహసీల్దార్‌గా జె.కే మోహన్ ఆచారిని మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తహసిల్దార్ ను పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దండు నరసింహ. పెద్దకొత్తపల్లి వార్డ్ మెంబర్ ఎల్లయ్య, మండల విశ్వబ్రాహ్మణ సంఘం సోదరులందరు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారి కి స్వాగతం



నవతెలంగాణ వనపర్తి రూరల్

ఖిల్లా గణపురం మండల విద్యాశాఖ అధికారి జయశంకర్ కు స్వాగతం పలికిన కాంగ్రెస్ మండల నాయకులు గణపురం మండలానికి విద్యాశాఖ అధికారిగా ఎన్నికైన ఆయనకు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ ఈ మండలంలో చదివంటటువంటి హై స్కూల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకూ మెరుగైనటువంటి ఫలితాలు రావడానికి మీ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ విద్యార్థులను చదువుతోపాటు క్రమశిక్షణ అందించాలన్నారు. ఈ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. కార్యక్రమంలో లచ్చిరెడ్డి జిల్లా వికలాంగుల అధ్యక్షులు గంజాయి రమేష్ ,మాజీ ఉపసర్పంచ్ యాదయ్య ,రవి నాయక్, మునగాల బాబు శీను, బాలరాజ్, చిట్యాల లింగస్వామి తదితరులు ఉన్నారు.

బీసీ బాలుర వసతి గృహాన్ని వేరే చోటికి తరలించండి



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పరిధిలోని బీసీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరుకున్నదని వాటి పైకప్పు పెచ్చులూడి కింద పడుతున్నదని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకున్నదన్నారు. మొన్న పడి నటువంటి వర్షాలకు పైకప్పు పెచ్చులూడి విద్యార్థుల మీద పడుతున్న సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. అదేవిధంగా హాస్టల్స్ లో వార్డెన్లు సమయ పాలనకు రావడంలేదని ఏ అధికారి కూడా హాస్టలపై పర్యవేక్షణ చేయడం లేదని ఆయన అన్నారు కాంపౌండ్ లేకపోవడం వలన పందులు లోపలికి వస్తున్నా యన్నారు. వెంటనే సంబంధిత అధికారులు దీనిపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పర్యాటక ప్రాంతాలపై ప్రచారం చేయాలి

జిల్లా ఆదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాలోని విశేషమైన, పర్యాటక ప్రాంతాల గురించి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక అధికారి ఆధ్వర్యంలో వనపర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యాటక దినోత్సవం ప్రాధాన్యత పై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అదనపు కలక్టర్ ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో శ్రీరంగాపూర్, పామాపురం, చంద్రగడ్, పానగల్ కోట, ఖిల్లా ఘనపూర్ కోటలు ఉన్నాయని, అప్పుడప్పుడు వాటిని సందర్శించి ఆహ్లాదం, ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. సోషల్ మీడియా ద్వారా, స్నేహితులకు చెప్పడం ద్వారా ఒక ప్రాంతం ప్రాచుర్యం పొందుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో పారిశుధ్యం పై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని, తమ ఇంటి ఆవరణ, పరిసరాల్లో చెత్త వేయకుండా చెత్త బుట్టలోనే చెత్త వేసే విధంగా చూడాలని విద్యార్థులను సూచించారు. పరిసరాల పరిశుభ్రత పర్యాటక రంగంతో ముడిపడి ఉంటుందని అన్నారు. ప్రాంతం పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా టూరిజం, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారం, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, కస్తూరిబా విద్యాలయ ఎస్.ఒ లోహిత, ఉధాప్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేషనలైజేషన్ ఉత్తర్వులకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ -కొల్లాపూర్

సెప్టెంబర్ 28న జిల్లా కేంద్రాల్లో జరిగే యుయస్పిసి నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలి.టియస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్. కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ రేషన్ ఐలైజేషన్ ఉత్తర్వులకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు పట్టణంలోని ఆర్ఐడీ కళాశాలలో నిరసన తెలిపారు. అశాస్త్రీయమైన సర్దుబాటు జి.ఓ. 25ను సవరించాలని,సర్దుబాటు కు ముందే బదిలీ అయిన యస్. జి. టి. లను రిలీవ్ చేయాలన్నారు. అప్పీల్స్ ను సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ చేశారు. కొల్లాపూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సము దాయ సమావేశంలో నిరసన కార్యక్ర మం చేపట్టిన అనంతరం



ఉపాధ్యాయులనుద్దేశించి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ మాట్లాడుతూ.. అసంబద్ధ జి ఒ 25 వలన ప్రాథమిక విద్య కుంటుపడుతదన్నారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలని, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20 గా నిర్ణయించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మీడియం వారీగా లెక్కించాలని, అదనపు ఉపాధ్యాయులను 1:30 నిష్పత్తిలో లెక్కించాలని, 2021 ఆగస్టులో ఏకపక్షంగా ఇచ్చిన హేతు బద్ధీకరణ జిఒ 25 పట్ల సర్వత్రా వ్యతిరేకత రావటంతోనే అమలు చేయకుండా నిలిపివేశారన్నారు. పలు పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి మూసి వేతకు దారితీస్తాయన్నారు. జిఒ 25 లోని నిబంధనలు సవరించాలని కోరుతూ ఈ రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపు తూ రేపు శని వారం రోజు కలెక్టర్ కు ఇచ్చే వినతి పత్రాల ఇచ్చారు. కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిశంకర్, జిల్లా నాయకులు ఖుర్బాన్ అలీ,శ్రీరాం నాయక్, చందు, క్రాంతి కుమార్, మూర్తి, శంకర్, హనుమంతు ఎల్ఎఫ్.ఎల్‌హెచ్ ఎం లు కృష్ణయ్య,కృష్ణా రెడ్డి, శోభారాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- తెలకపల్లి

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలను చైతన్యం చేసేందుకు శుక్రవారం మండల పరిధిలోని రాకొండా,పర్వతపురం గ్రామాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యం తో కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదని అది చట్ట ప్రకారం నేరం అని బాల్య వివాహాలు చేయడం వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటిగురించి వివరించి ప్రతిజ్ఞ చేయించారు.ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా "చైల్డ్ లైన్" 1098 కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు కొనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఒ,ఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడీ వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందించాలని కోరారు. అనంతరం రాకొండ అప్పర్ ప్రైమరీ స్కూల్ (యు పి ఎస్).పాఠశాల లో బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ప్రతిజ్ఞ చెప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విజయ లక్ష్మి, శమల.మదు.రమేష్.వరలక్ష్మి. పంచాయతి కార్యదర్శులు రాజు గులాంమహ్మద్ ,అంగన్వాడి టీచర్స్ వసంత. అంజనమ్మ. ఆశ. ఏ ఎన్ ఎం అలివెలమ్మ. కోనే ర్ సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్. పాల్గొన్నారు.

కబ్జా పాలైన చెరువు భూములపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- **దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ వంగూరి జయశంకర్**

నవ తెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లాలో రియల్ ఎస్టేట్ కబ్జాకు గురైన చెరువు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ వంగూరి జయశంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



హైదరాబాద్ నగరంలో హైడ్రాను పక్కాగా నిర్వహిస్తూ, కబ్జాలకు గురైన చెరువు శిఖం భూములను ప్రభుత్వం సొంతం చేసుకొనడంను ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు దళిత పొలిటికల్ జేఏసీ తరఫున స్వాగతం పలుకుతూ, అర్హులైన ప్రతి పేదకు సంక్షేమ పథకాలు చేరేలా "దిశ" కమిటీని, అధ్యక్షులు గా మల్లు రవిని నియమించడం బాగుందన్నారు. హైడ్రాను అన్ని వర్గాల ప్రజల స్వాగతించేందుకు త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని ఈ సందర్భంగా జయ శంకర్ పేర్కొన్నారు.

నేడు మండల లెవెల్ టోర్నమెంట్ సెలక్షన్స్..

నవతెలంగాణ మరికల్

మరికల్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల యందు నేడు శనివారం 2024,-14/17 , బాలుర, బాలికల, మండల్ లెవెల్ టోర్నమెంట్ (కం) సెలక్షన్స్ ప్రారంభం నిర్వహించనున్నట్టు జడ్పిహెచ్ఎస్ బాలుర ప్రధానో పాధ్యాయురాలు జి హెచ్ ఎం, కే.నాగరత్నమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క టోర్నమెంట్లో ,కోకో, వాలీబాల్, కబడ్డీ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలో పాల్గొనే వారికి శరతులు వర్తిస్థాయిని తెలిపారు.

భీములమ్మకు ఘన నివాళి

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మహబూబ్ తల్లి కురువ భీములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట, మోనేష్, తిరు మలేష్,.రాము,రాజు నాయుడు ,అంజి,కామేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా కొల్లాపూర్ మామిడి రైతుల సహకార సంఘం ఎన్నిక

కొల్లాపూర్ : కొల్లాపూర్ మామిడి రైతుల సహకార సంఘం సంభందిత అధికారుల సమక్షంలో ఏర్పాటు.శుక్రవారం కొల్లాపూర్ మామిడి రైతుల సహకార సంఘం ఏర్పాటు చేయడమైనది. ఏకగ్రీవంగా సంఘ గౌరవ అధ్యక్షులుగా ఎల్లేని సుధాకర్ రావుని ఎన్నుకున్నారు. సంఘం సభ్యులు అధ్యక్షులుగా పెద్దూరి రామస్వామి ని ఎన్నుకున్నారు. అదేవిధంగా పెబ్బేటి శివకుమార్, ఎర్లమోని రామస్వామి,మానపాడు పెంటమ్మ,పెబ్బేటి స్వప్న, మన్నెమోని పుల్లయ్య,సారాయి శేఖర్, ఎల్లేని కృష్ణారావు, బొబ్బిటి విష్ణువర్ధన్ రెడ్డిగార్లను డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. . రాబోయే రోజుల్లో మామిడి రైతుల సమస్యలను నాణ్యత రాష్ట్ర స్థాయి మామిడి సొసైటీ అనుసంధానం, ఇతర సమస్యలపై రైతులకి అవగాహన కల్పిస్తూ అండగా సంఘం ఉంటుందని స్పష్టం చేశారు సంఘం సభ్యులు అనంతరం మామిడి రైతులతో కలుపుకుని అతి త్వరలో సంఘ సభ్య త్వాలు, అధికారులు, మరియు అగ్రి కల్చర్,భూసార పరీక్ష కేంద్ర అధికారులచే స్థానిక రాష్ట్ర వ్యవసాయ మంత్రి ని కలుపుకొని త్వరలోనే కొల్లాపూర్ మామిడి రైతుల వర్క్ షాప్ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, మామిడి రైతుల సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఫోరం మండల కమిటీ ఏర్పాటు

నవాబ్ పేట: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్స్ ఫోరం కమిటీ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒక జీవో జారీ చేసింది అని తహశీల్దార్ శ్రీనివాసులు ఆదేశించారు.ఈ సందర్భంగా మండల స్థాయి కమిటీ చైర్మన్ గా తహశీల్దార్ బాధ్యతను వహించి కన్వీనర్ గా ఐసీడీఎస్ సూపర్వైజర్, కమిటీ సభ్యులుగా ఎంపీడీవో జయరాం నాయక్ ఎంపీఓ బద్రు నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ ఏపీఎం జీవ రత్నం ఏపీఓజ్యోతి తదితరులు ఉంటారని ఆయన సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యలను,తమ సమస్యలను తలిదండ్రులను పట్టించుకోకుండా ఉండే కొడుకులను పిలిచి ఈ కమిటీ సమన్వ యకర్తగా వ్యవహరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.